జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ బుధవారం 12 ఆగస్టు 2026 సంపుటి : 01 సంచిక :209 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మా డిమాండ్లలో ఎలాంటి మార్పు లేదు



- మొదటి నుంచి ఒకటే వైఖరి : ఖర్గే
- మూడు అంశాలపై విపక్షాల వైఖరి మారలేదన్న మల్లికార్జున ఖర్గే
- జంతర్ మంతర్ విద్యార్థులపై లాఠీఛార్జ్, కాల్పులపై ప్రకటనకు డిమాండ్
- రామ మందిర విరాళాల దుర్వినియోగంపై సమాధానం చెప్పాలని పట్టుబాటు

## శబరిమల మహిళల ప్రవేశంపై అక్టోబర్‌లో సుప్రీం తీర్పు

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ హింట్
- బోధ్ గయ ఆలయ నిర్వహణ కేసు విచారణ సందర్భంగా చెప్పిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్
- మే 14న తీర్పును రిజర్వ్ చేసిన రాజ్యాంగ ధర్మాసనం
- ఆలయంతో సహా మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తన తీర్పును రిజర్వ్



### సీడ్ యాక్సెస్ రోడ్డు పనులకు

# గ్రీన్ సిగ్నల్



- పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు
- అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనులకు తొలగిన అడ్డంకులు
- భూసేకరణ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలు చేసిన రైతులు
- నిబంధనల ప్రకారమే ముందుకెళ్తున్నామని వాదనలు వినిపించిన ఏజీ దమ్మాలపాటి

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణంలో కీలకమైన 'సీడ్ యాక్సెస్ రోడ్డు' పనులకు ఉన్న న్యాయ పరమైన అడ్డంకులు ఎట్టకేలకు తొలగిపో యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. దీంతో రాజధానిలో పెండింగ్‌లో ఉన్న రహదారుల నిర్మాణ పనులకు మార్గం సుగమం అయింది. సీఆర్డీఏ పరిధిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా భూమిని సేకరించేందుకు నోటిఫికేషన్ - మిగతా3లో



## చంద్రుడిపై 'మూన్ బేస్'

- ఇస్రోకు నాసా ఆహ్వానం
- భారత్, అమెరికా బాండ్ మరింత స్ట్రాంగ్!
- చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద మానవ స్థావరం ఏర్పాటుకు అమెరికా ప్రణాళిక
- ప్రతిష్టాత్మక మూన్ బేస్ కార్యక్రమంలో చేరాలని ఇస్రోకు నాసా ఆహ్వానం
- బెంగళూరులో భారత్-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశం

### ప్రతికూల పరిస్థితుల్లోనూ 10.7 శాతం సానుకూల

# ఆర్థిక వృద్ధిరేటు

- 2026 జులై నెల ఆర్థిక నివేదికను సీఎంకు అందించిన ప్రణాళిక విభాగం
- ఎల్‌నినో సంక్షోభంలోనూ ఏపీకి సానుకూల వృద్ధి ఉందని నివేదికలో వెల్లడి
- 2025-26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటు
- ఆర్థిక వ్యవస్థ స్థిరమైన ప్రగతిని కనబరుస్తోంది



**అమరావతి**

రాష్ట్రం ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ 10.7 శాతం సానుకూల ఆర్థిక వృద్ధిరేటు సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర వృద్ధిరేటును 15 శాతానికి తీసుకెళ్లేలా ప్రతి ప్రభుత్వ శాఖ వనరులను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిర్దిష్ట లక్ష్యాలతో ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశిం చారు. క్షేత్రస్థాయి వరకు సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషిస్తూ, సామాన్యుడిపై ఎలాంటి ధరల భారం పడకుండా తగిన కార్యాచరణ చేపట్టాలని సూచించారు. జులై 2026 నెలవారీ నివేదికను ప్రణాళిక శాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సచివాలయంలో అందచేశారు. రాష్ట్రంలో ఎల్?నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదైనప్పటికీ స్థూల ఉత్పత్తి పడిపోకుండా అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. వాణిజ్య పన్నుల శాఖ తరహాలోనే ప్రతి ప్రభుత్వ - మిగతా3లో

### 158 గ్రామాలకు తొలిసారి

# రహదారి



- చిట్టచివరి గ్రామానికి సైతం రోడ్డు సౌకర్యం
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పవన్ ఆదేశం
- పంచాయతీరాజ్ అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష
- మరో 158 ఆవాసాలకు తొలిసారి రహదారి సౌకర్యం
- ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.422.10 కోట్ల నిధులు

**అమరావతి**

రాష్ట్రంలోని చిట్టచివరి గ్రామానికి సైతం రోడ్డు సౌకర్యం కల్పించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు గ్రామీణ రహదారుల నిర్మాణంపై పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే అడవితల్లి బాట పేరిట అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఎన్నో గిరిజన గ్రామాలకు తొలిసారి రహదారి సౌకర్యం కల్పించారు. ఇప్పుడు మైదాన ప్రాంతాల్లో మారుమూల పల్లెలు, ఆవాసాలకు, కుగ్రామాలకు రోడ్లు వేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 158 మారుమూల గ్రామాలకు అనుసంధాన రహదారులు నిర్మించేందుకు పరిపాలన అనుమతులిచ్చారు. 347 కిలోమీటర్ల పొడవున, 146 రోడ్లు, 19 వంతెనల నిర్మాణం - మిగతా3లో

### భారత్‌లో అరుణాచల్ అంతర్భాగం..

## మార్చడం ఎవరితరం కాదు

- ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరన్న విదేశాంగ శాఖ
- 27 ప్రాంతాలకు భారత పేర్లపై చైనా అభ్యంతరం
- సరిహద్దుల్లో శాంతి అత్యంత కీలకమన్న భారత్
- ఆగస్టు 6న ఎల్ఏసీ పరిస్థితిపై చర్చలు
- దౌత్య, సైనిక మార్గాలు కొనసాగించేందుకు అంగీకారం





### మొరాయించిన

# పాస్‌పోర్టు సర్వర్లు

- విజయవాడలో దరఖాస్తుదారుల పడిగాపులు
- దేశవ్యాప్తంగా నిలిచిపోయిన పాస్‌పోర్టు సేవలు
- విజయవాడ, తిరుపతి, హైదరాబాద్ కేంద్రాల్లో తీవ్ర అంతరాయం
- స్లాట్లు బుక్ చేసుకుని వచ్చి అవస్థలు పడుతున్న దరఖాస్తుదారులు

**అమరావతి**

దేశవ్యాప్తంగా పాస్‌పోర్టు సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. టెక్నికల్ సమస్యల కారణంగా పాస్‌పోర్టు సర్వర్లు ఒక్కసారిగా మొరా యించాయి. దీంతో ఆన్‌లైన్ సేవలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సర్వర్ల డౌన్ ప్రభావం తెలుగు రాష్ట్రాలపై తీవ్రంగా - మిగతా3లో

# చంద్రుడిపై 'మూన్ బేస్'

అంతరిక్ష పరిశోధనల్లో భారత్-అమెరికా మధ్య సహకారం మరింత విస్తరించనుంది. చంద్రుడిపై మానవ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా చేపడుతున్న ప్రతిష్ఠాత్మక మూన్ బేస్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) ఆహ్వానించింది. చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో మానవులు నివసించేందుకు వీలుగా శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. వరుసగా మానవ సహిత, మానవరహిత మిషన్లను నిర్వహించి ఈ స్థావరాన్ని అభివృద్ధి చేయాలని నాసా భావిస్తోంది.



### దక్షిణ ధ్రువంపైనే ఎందుకు?

చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతం ప్రపంచ అంతరిక్ష సంస్థలకు అత్యంత కీలకంగా మారింది. ఈ ప్రాంతంలో నీటి మంచు, ఇతర వనరులు ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. భవిష్యత్తులో వ్యోమగాముల జీవనానికి, పరిశోధనలకు ఇవి ఉపయోగపడే అవకాశం ఉంది. దీంతో చంద్రుడి దక్షిణ ధ్రువంపై మరిన్ని పరిశోధనలు చేపట్టేందుకు అమెరికా సహా పలు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. చంద్రుడిపై శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వ్యోమగాములు అక్కడ నివసిస్తూ, పనిచేస్తూ, శాస్త్రీయ పరిశోధనలు చేసే అవకాశం కల్పించాలన్నది మూన్ బేస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. అంతేకాకుండా భవిష్యత్తులో చంద్రుడిని దాటి సుదూర అంతరిక్ష ప్రాంతాలకు మానవులను పంపేందుకు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేయడంలోనూ ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నాసా చెబుతోంది.

### ఆర్టెమిస్ ఒప్పందాల ఆధారంగా!

భారత్, అమెరికా మధ్య ఇప్పటికే కొనసాగుతున్న అంతరిక్ష భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే క్రమంలో నాసా ఈ ఆహ్వానం ఇచ్చింది. ఆర్టెమిస్ అకార్డ్స్ కింద ఇరు దేశాల మధ్య ఉన్న భాగస్వామ్యాన్ని ఆధారంగా చేసుకుని ఇస్రోను మూన్ బేస్ కార్యక్రమంలో భాగం కావాలని నాసా కోరింది. చంద్రుడిపై మానవ పరిశోధనలు, శాస్త్రీయ సమాచార మార్పిడి, సాంకేతిక సహకారం వంటి అంశాల్లో భారత్-అమెరికా కలిసి పనిచేసేందుకు ఈ ప్రతిపాదన ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో ఇస్రో భాగస్వామ్యం అయితే చంద్రుడిపై భవిష్యత్తు పరిశోధనల్లో భారత్ పాత్ర మరింత పెరగనుంది.

### బెంగళూరులో సమావేశం

భారత్-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ తొమ్మిదో సమావేశం ఆగస్టు 5, 6 తేదీల్లో బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న అంతరిక్ష సహకారాన్ని మరింత విస్తరించడం, కొత్త రంగాల్లో కలిసి పనిచేయడం వంటి అంశాలపై అధికారులు చర్చించారు. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం, భవిష్యత్తు పరిశోధనల్లో సహకారాన్ని పెంచుకోవడంపై ఇరు దేశాలు అంగీకరించాయి. సాధారణ అంతరిక్ష పరిశోధనలతో పాటు వాణిజ్య అంతరిక్ష రంగంలోనూ భాగస్వామ్యాన్ని విస్తరించుకోవాలని నిర్ణయించాయి.

### నిసార్ మిషన్ విజయంతో!

ఇటీవల విజయవంతమైన నాసా-ఇస్రో సంయుక్త నిసార్ మిషన్ కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. భూమిని పరిశీలించేందుకు నాసా, ఇస్రో కలిసి ఈ మిషన్‌ను చేపట్టాయి. ఈ మిషన్ విజయంతో రెండు దేశాల అంతరిక్ష సంస్థల మధ్య సహకారానికి మరింత ఊతం లభించింది. నిసార్ మిషన్ తర్వాత కూడా అంతరిక్ష శాస్త్రం, సాంకేతిక రంగాల్లో మరిన్ని సంయుక్త కార్యక్రమాలను చేపట్టాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. భవిష్యత్తులో మానవ అంతరిక్ష ప్రయాణానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిపైనా కలిసి పనిచేయాలని చర్చించాయి.

### ట్రస్ట్ కార్యక్రమం కింద!

అంతరిక్షంతో పాటు కీలక సాంకేతిక రంగాల్లో భారత్-అమెరికా సహకారాన్ని పెంచేందుకు ట్రస్ట్ కార్యక్రమం కింద కూడా చర్చలు కొనసాగుతున్నాయి. రక్షణ, కృత్రిమ మేధ, సెమీకండక్టర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, ఇంధనం, అంతరిక్షం వంటి రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఇందులో భాగంగా అంతరిక్ష రంగంలోనూ కొత్త అవకాశాలను అన్వేషించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. శాస్త్రీయ పరిశోధనలతో పాటు వాణిజ్య అంతరిక్ష రంగంలో సహకారం పెంచుకునే అంశాలపైనా దృష్టి సారించాయి.

### శాస్త్రీయ సమాచార మార్పిడి

ఆర్టెమిస్ ఒప్పందాల కింద శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడంపై చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. అంతరిక్ష పరిశోధనల్లో లభించే సమాచారాన్ని శాస్త్రవేత్తలు పరస్పరం ఉపయోగించుకోవడం ద్వారా కొత్త పరిశోధనలకు అవకాశం ఏర్పడుతుందని భావిస్తున్నారు. అంతరిక్షాన్ని శాంతియుత ప్రయోజనాల కోసం వినియోగించడం, భవిష్యత్తులో అంతరిక్ష కార్యకలాపాలు దీర్ఘకాలికంగా, సురక్షితంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలపైనా చర్చించారు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యకలాపాల దీర్ఘకాలిక స్థిరత్వానికి సంబంధించిన మార్గదర్శకాలను అమలు చేయడానికి ఇరు దేశాలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయి.

# శబరిమల మహిళల ప్రవేశంపై అక్టోబర్‌లో సుప్రీం తీర్పు

దేశవ్యాప్తంగా ఎంతో ఉత్కంఠ రేపుతున్న శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఈ ఏడాది అక్టోబర్‌లో వెలువడుతుందని సుప్రీంకోర్టు మంగళవారం వెల్లడించింది. బోధ్? గయ ఆలయ నిర్వహణ కేసు విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, శబరిమల విషయంపై మౌఖికంగా చెప్పారు. ఈ విషయాన్ని పిటిషనర్లలో ఒకరి తరఫున వాదిస్తున్న న్యాయవాది అమోల్ బి కరాండే చెప్పుకొచ్చారు. తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం రిజర్వ్ చేసిన శబరిమల తీర్పు తర్వాత బోధ్ గయ పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తామని సీజేఐ మౌఖికంగా చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కేసును అక్టోబర్ 6వ తేదీకి షెడ్యూల్ చేశారని ఈటీవీ భారత్‌కు తెలిపారు. ఈ ఏడాది మే 14న కేరళలోని శబరిమల ఆలయంతో సహా మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఇందులో బహుళ మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధి, విస్తృతికి సంబంధించిన పిటిషన్లను విచారించింది. ఈ తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 16 రోజుల పాటు విచారించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు సి.ఎస్. వైద్యనాథన్, అభిషేక్ సింఘ్వీ, ముకుల్ రోహత్గీ, ఇందిరా జైసింగ్, నీరజ్ కిషన్ కౌల్, గోపాల్ శంకరనారాయణన్ తదితరులు చేసిన వాదనలను పరిగణనలోకి తీసుకుంది. భారత రాజ్యాంగం అప్పగించిన న్యాయ సమీక్ష అనే విధిని తాము చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని తీర్పు రిజర్వ్ చేసే సమయంలో సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సామాజిక సంస్కరణ, సంక్షేమం అంశాల్లో ఆ బాధ్యతను త్యజించేది లేదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని విస్తృత రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది. రాజ్యాంగం ప్రకారం సామాజిక సంక్షేమం, సంస్కరణల బాధ్యత శాసన నిర్మాణ వ్యవస్థదే అయినప్పటికీ ఆ అంశాల్లో న్యాయవ్యవస్థకు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అధికారం ఉంటుందని ఈ కేసులో కోర్టు సహాయకుడి (అమికస్ క్యూరీ)గా ఉన్న సీనియర్ న్యాయవాది కె.పరమేశ్వరన్ పేర్కొన్నారు. అత్యుత్సాహవంతుడైన సంస్కరణవాదిగా న్యాయ వ్యవస్థ ఉండదని, అదే సమయంలో ప్రేక్షక పాత్రకూ పరిమితం కాబోదని తెలిపారు. ఈ వాదనతో ఏకీభవించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, రాజ్యాంగ విధిని న్యాయవ్యవస్థ విస్మరించజాలదని స్పష్టం చేశారు. అటు మతపరమైన ఆచారాల వ్యవహారాల్లో కోర్టుల న్యాయసమీక్ష తగదని కేంద్రం తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. శబరిమలలో 10-50 ఏళ్ల మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఈ వయసు మహిళలకు ఆలయంలోకి ప్రవేశం నిరాకరణ అంటరానితనంగా, రాజ్యాంగ అధికరణం 17కు ఉల్లంఘనగా ఉందని తీర్పులో అత్యున్నత న్యాయస్థానం అభివర్ణించింది. అయితే, ఆ తర్వాత ఈ తీర్పుపై సుప్రీం కోర్టులో పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఫలితంగా ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తూ 2019 నవంబరులో నాటి సీజేఐ జస్టిస్ రంజన్ గొగొయ్ నిర్ణయించారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో విస్తృత రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టి తీర్పును రిజర్వ్ చేసింది. ఈ ధర్మాసనంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బి.వి. నాగారత్న, జస్టిస్? ఎం.ఎం. సుందరేష్, జస్టిస్? అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్, జస్టిస్? ప్రసన్న బి. వరలే, జస్టిస్? ఆర్. మహాదేవన్, జస్టిస్? జోయ్?మాల్య బాగ్చి ఉన్నారు.



## సరైన దుస్తులు ధరించండి

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే అనిల్ ఝా వత్స్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల ముందు, ముఖ్యంగా మహిళల సమక్షంలో ఆయన బనియన్, నిక్కరు ధరించి కూర్చున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ముఖ్యమంత్రి అసెంబ్లీ వేదికగా ఆయన ప్రవర్తనను తప్పుబట్టారు.

వాయువ్య ఢిల్లీలోని కిరారి నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ ఝా, తన కార్యాలయంలో బనియన్, నిక్కరుతో కుర్చీలో కూర్చుని ఉండటం ఆ వీడియోలో కనిపిస్తోంది. ఒడిలో కాషాయ కండువా వేసుకుని, లక్ష్మీ యోజన పథకానికి సంబంధించిన పత్రాలపై ఆయన సంతకాలు చేస్తున్నారు. ఆ సమయంలో మహిళలతో సహా పలువురు ప్రజలు ఆయన చుట్టూ క్యూలో వేచి ఉన్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

సోమవారం అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఈ అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఎమ్మెల్యే ప్రవర్తన సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. "మీ ప్రవర్తన అత్యంత విచారకరం. మహిళలు పత్రాలపై సంతకాలు చేయించుకోవడానికి వచ్చినప్పుడు కనీసం సభ్యతతో కూడిన వస్త్రధారణ ఉండాలి కదా" అని ఆమె మండిపడ్డారు. ప్రజాప్రతినిధిగా ఇలా వ్యవహరించడం ఆమోదయోగ్యం కాదని, ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అయితే, ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు సభలో నిరసన వ్యక్తం చేశారు.

## 'కేరళ' ఇకపై 'కేరళం'..



కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ ప్రతిపాదించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. మంగళవారం విపక్ష సభ్యుల నినాదాలు, నిరసనల మధ్య ఎటువంటి చర్చ లేకుండానే ఈ బిల్లును సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఫలితంగా రాష్ట్రం పేరు మార్పు ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తయింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో లేకపోవడంతో, ఆయన తరఫున హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను ప్రవేశపెట్టారు. ఢిల్లీలో నిరసనకారులపై పోలీసుల చర్యలతో పాటు ఇతర కీలక అంశాలపై అమిత్ షా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ గందరగోళ పరిస్థితుల నడుమనే బిల్లుకు సభ ఆమోదం ముద్రవేసింది. మలయాళంలో తమ రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, అధికారికంగా కూడా అదే పేరును ఖరారు చేయాలని కేరళ శాసనసభ 2024 జూన్‌లో తీర్మానం చేసింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అనంతరం, రాష్ట్రపతి ఈ ముసాయిదా బిల్లును రాష్ట్ర అసెంబ్లీకి పంపారు. 2026 జులైలో అసెంబ్లీ దీనికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ బిల్లు ఆమోదంతో రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో సవరణలు జరగనున్నాయి.

## భారత్‌లో అరుణాచల్ అంతర్భాగం.. మార్చడం ఎవరితరం కాదు: కేంద్రం




అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని విదేశాంగ శాఖ మరోసారి స్పష్టం చేసింది. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందని పేర్కొంది. ఈ వాస్తవాన్ని మార్చడం ఎవరితరం కాదని తేల్చిచెప్పింది. అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు భారత పేర్లను అధికారికంగా గుర్తించడంపై చైనా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ ఈ మేరకు స్పందించింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో విడదీయలేని, అంతర్భాగమని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. భారత నిర్ణయాన్ని 'చెల్లదు' అంటూ చైనా చేసిన ప్రకటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు. భారత్-చైనా సంబంధాల్లో సరిహద్దు అంశాలు అత్యంత కీలకమైనవని జైస్వాల్ తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత కొనసాగడం రెండు దేశాల విస్తృత సంబంధాలకు ఎంతో ముఖ్యమన్నారు. సరిహద్దు పరిస్థితులు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతాయని స్పష్టం చేశారు. ఆగస్టు 6న జరిగిన భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల సంప్రదింపులు, సమన్వయ యంత్రాంగం 36వ సమావేశంలో వాస్తవాధీన రేఖ వెంట పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత కొనసాగించాల్సిన అవసరాన్ని భారత్ మరోసారి నొక్కి చెప్పిందన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ఉన్న దౌత్య, సైనిక మార్గాలను కొనసాగించాలని రెండు దేశాలు అంగీకరించినట్లు జైస్వాల్ తెలిపారు. డబ్ల్యూఎంసీసీ సమావేశాలు, స్థానిక కమాండర్ స్థాయి చర్చలు సహా ఇతర అంగీకరించిన మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

## మా డిమాండ్లలో ఎలాంటి మార్పు లేదు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్షాలు తమ డిమాండ్లను మార్చులేదని అన్నారు. విద్యార్థులపై పోలీసుల చర్య, రామ మందిర విరాళాల వ్యవహారం, ప్రభుత్వ క్షమాపణ వంటి మూడు అంశాలపై తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం పార్లమెంట్?లో స్పష్టమైన ప్రకటన చేసే వరకు వాటిని లేవనెత్తుతామని తెలిపారు. పార్లమెంట్ ప్రాంగణంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

"మేం మా లక్ష్యాన్ని మార్చుకోవడం లేదు. మొదటి నుంచే మా వైఖరి ఒకటే. మూడు నిర్దిష్ట అంశాలపై మేం సమాధానం కోరుతున్నాం. మొదటి అంశం విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జి, కాల్పులకు సంబంధించినది. ఈ ఆదేశాలు ఎవరు ఇచ్చారు? అవి ఎలా జరిగిందో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. దీనిపై సభలో సమాధానం కావాలి. లాఠీఛార్జి వల్ల పలువురు విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో పాలయ్యారు. 100 మందికిపైగా స్వల్పంగా గాయపడ్డారు. మరికొందరికి పెల్లెట్ గన్? గాయాలయ్యాయి. ఈ విషయంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతున్నాం. ఘటన జరిగి 18 రోజులు గడిచినా పూర్తి స్థాయి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. వారు కేవలం ఓ చిన్న ప్రకటన చేసి అంశాన్ని ముగించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. విద్యార్థులపై పోలీసుల చర్యతో పాటు రెండోది రామ మందిర విరాళాల చోరీ. ఇక మూడోది, క్షమాపణలు చెప్పాలి. ఈ మూడు డిమాండ్లు మొదటి నుంచే ఉన్నాయి. ఇప్పటికి కొనసాగుతున్నాయి. పరిష్కారం లభించే వరకు వాటిని విపక్షాలు లేవనెత్తుతాయి"


### ఝార్ఖండ్ అంశం వేరు

ఝార్ఖండ్‌లో జేపీఎస్?సీ-జేఎస్?ఎస్?సీ పరీక్షల అవకతవకలకు వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళనపై కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించడంపై కూడా ఖర్గే స్పందించారు. ఝార్ఖండ్ అంశం పూర్తిగా వేరే విషయమని చెప్పారు. వందలాది అంశాలుంటే వాటిన్నింటినీ ఒకేరోజు చర్చిస్తామా అని అన్నారు. ప్రతి సమస్యను ఒకేసారి సభలో ప్రస్తావించాలా అని ప్రశ్నించారు. ఒక్కో అంశాన్ని దాన్ని ప్రాధాన్యత సందర్భాన్ని బట్టి చర్చిస్తామని తెలిపారు. అంతకుముందు పార్లమెంట్? ప్రాంగణంలో ఝార్ఖండ్? విద్యార్థుల ఆందోళనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఝార్ఖండ్‌లో నిరసన చేస్తున్న విద్యార్థులను కలిశారని తెలిపారు. అలాగే ఎన్?డీఏ ఎంపీలు చేసిన నిరసనపై స్పందిస్తూ, పార్లమెంట్? ప్రాంగణంలో ఇలా చేయడం మొదటిసారి చూస్తున్నానని వ్యాఖ్యానించారు. కనీసం వారిని ఇలా నిరసనకు దిగేలా చేశామని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు వచ్చి ప్రకటన చేయాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళన, పోలీసుల చర్యలపై ప్రభుత్వం సభలో సమాధానం ఇవ్వాలని కోరారు.

### 'మోదీ, షా సభకు రావడం లేదు'

ఇక సోమవారం ఖర్గే కలిసి రాహుల్? గాంధీ మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. పార్లమెంట్?లో ప్రతిష్టంభనకు ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షానే కారణమని ఆరోపించారు. సాధారణ అంశాలపై అమిత్ షా అభిప్రాయం వినడం తమకు అవసరం లేదని రాహుల్ గాంధీ అన్నారు. నిరసన చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్ కాల్పులకు ఆదేశాలు ఇచ్చారా? లేదా? అనే విషయాన్ని హోంమంత్రి సభలో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నిరసనలు, పోలీసుల చర్యలపై చర్చకు అమిత్ షా సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం పేర్కొన్న నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా.. హర్ మన్ తిరంగా' అంటూ దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్‌ను షేర్ చేసుకున్న ప్రధాని.. ఆగస్టు 15ను గర్వంగా జరుపుకోవాలని సూచించారు. 'వికసిత్ భారత్' నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఇంటా హర్ ఘర్ తిరంగాను ఓ వేడుకగా మార్చుకుందాం" అని పేర్కొన్నారు. ఇటీవల 'ఎక్స్' వేదికగానూ మోదీ 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రజలను కోరారు. త్రివర్ణ పతాకం దేశ గర్వానికి ప్రతీక అని తెలిపారు. దేశం కోసం అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అది అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని 'వందేమాతరం' 150వ వార్షికోత్సవానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. దేశభక్తి, త్రివర్ణం పతాకంపై గర్వం, మాతృభూమిపై ప్రేమను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' ద్వారా జాతీయ పతాకంతో ప్రజలకు మరింత వ్యక్తిగత అనుబంధం ఏర్పడేలా ప్రోత్సహిస్తున్నారు.

# ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మండల నాయకులు. గ్రామ కమిటీ అధ్యక్షులు.కార్యకర్తలు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమం పూర్తిచేయాలి




**ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మండల నాయకులు. గ్రామ కమిటీ అధ్యక్షులు.కార్యకర్తలు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమం పూర్తిచేయాలి మండల నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దొన్ను దొర విజ్ఞప్తి.**

**అనంతగిరి మండలం. ఆగస్టు 11. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. కొత్తూరు పంచాయతీ. శివలింగపురం గ్రామ ప్రైవేట్ అతిథి గృహం వద్ద మంగళవారం నాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి నరేంద్ర. ఉపాధ్యక్షుడు భీమరాజు తదితరుల ఆధ్వర్యంలో మండల నాయకుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి పార్టీ ఇంచార్జ్ దొర పాల్గొని ఇంటింటి కార్యక్రమం నిర్వహణపై మండల నాయకులకు దిశా.నిర్దేశం చేశారు. అనంతగిరి మండలంలో ఇంటింటి ప్రచార కార్యక్ర మం నిర్వహణ సక్రమంగా జరగటం లేదని అసలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రచారం. సమాచారం అందించడంలోమండల నాయకులు వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనుండి మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించి పార్టీ అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయవలసిన బాధ్యత అందరి పైన ఉందని ఇందుకోసం నాలుగైదు పంచాయతీలు కలుపుకొని ఒక్కొక్క కమిటీ వేయడం జరిగిందని కమిటీ పర్యవేక్షణలో పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు ఇంటింటి కార్యక్రమం పై పనిచేసి నిర్ణీత సమయంలో సమాచారం పూర్తి చేయాలని సమావేశంలో నాయకులను కోరారు. మండల కమిటీ ఆదేశాలను పాటించకుండా అశ్రద్ధ వహించిన ఇంకేంటి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనక పోయిన పార్టీ నియమ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయని సమావేశంలో తెలిపారు. పార్టీ కార్యక్రమాల కుపనిచేయకుండా పార్టీ పేరు చెప్పుకొని నేను పలానా పార్టీ నాయకుడు అని ప్రజల్లోకి వెళ్తే పార్టీ క్షమించదని హెచ్చరించారు. పార్టీకి పని చేసిన వ్యక్తులకే స్థానిక సంస్థ ఎన్నికలలో సీట్లు కేటాయించడం జరుగుతుందని పార్టీకి పనిచేయకుండా పలానా ఎం.పీ.టీ.సీ సెగ్మెంట్ సీటు కావాలని సర్పంచ్ పోటీకి సహకరించాలని కోరిన పార్టీ సహకరించబోదని విస్తృత స్థాయి సమావేశంలో కరాకండిగా ఇన్చార్జి తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని పనిచేసిన నాడే పార్టీ సహకరిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈశ్వరరావు. శివ. గంగులు. రంజిత్.శంకర్రావు దొన్ను. ఇంటి సూర్యనారాయణ. అర్జున్. అంగరయ్య. వెంకటేష్. పైడ్రాజు. రవీంద్ర తదితరు నాయకులు పాల్గొన్నారు.

# తల్లీబిడ్డల ఆరోగ్యానికి 'ఎక్స్‌ప్రెస్' భరోసా

**-ఎమ్మెల్యే సత్యప్రభ**
**--ప్రత్తిపాడు,ఏలేశ్వరం సీహెచ్‌సీలకు నూతన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్సులు**
**--ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**




**కాకినాడ జిల్లా ఆగస్టు 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు.ఏలేశ్వరం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ప్రత్తిపాడు,ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం కేటాయించిన నూతన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్సులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు,నవజాత శిశువులకు అత్యవసర సమయాల్లో సత్వర వైద్య సేవలు అందించేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్సులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని తల్లీబిడ్డలను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించడంతో పాటు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా ఈ అంబులెన్సులు దోహదపడతాయని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి గర్భిణులు, బాలింతలు, చిన్నారులను ఆసుపత్రులకు తరలించడంలో ఈ వాహనాల సేవలు కీలకంగా నిలుస్తాయని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, టౌన్ నాయకులు బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,సీహెచ్‌సీల అభివృద్ధి కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు వెలుగుల నాని,వాగు రాజేష్,బొల్లు చిన్నా,బుగత శ్రీను,మండల కూటమి నాయకులు బ్యాంకు రాజు,నూకతాటి ఈశ్వరుడు, గంగిరెడ్ల మణికంఠ,మాగాపు వీరబాబు కార్యకర్తలు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీకి బూమ్ రాంగ్ అవుతోందా



**విజయవాడ :** రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం, చట్టాలు-పరిపాలనపై క్షుణ్ణమైన అవగాహన ఉన్న ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ వంటి వైఎస్సార్సీపీ సీనియర్ నేతలకు ఏది ప్రజాదరణ పొందే అంశమో, ఏది శూన్యమైన విమర్శో స్పష్టంగా తెలుసు. దశాబ్దాల తరబడి ఎన్నికల రాజకీయాలను ఒంటబట్టించుకున్న ఈ అనుభవజ్ఞులకు.. కనీస ఆధారం లేకుండా ప్రతిపక్షం లేవనెత్తే అంశాలు ప్రతికూలతను పెంచుతాయే తప్ప, ప్రజల నుంచి ఒక్క శాతం కూడా సానుకూలతను తీసుకురావు అనే నిలువెత్తు సత్యం తెలియంది కాదు. అయినా సరే, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్దేశిస్తున్న వ్యూహాలకు తలొగ్గి, తమ సొంత రాజకీయ క్రెడిబిలిటీని బలిపీఠం ఎక్కించేసుకుంటున్నారు.గతంలో ఉమ్మడి ఏపీ కాంగ్రెస్ హయాం నుంచి నేటి వైఎస్సార్సీపీ వరకు సీనియర్ నాయకులుగా చెరగని ముద్ర వేసుకున్న ఈ నేతలు.. జగన్ అనుసరిస్తున్న ఏకపక్ష రాజకీయ శైలి వల్ల సమాజంలో తమ ఆత్మగౌరవాన్ని కోల్పోతున్నారనే చర్చ నడుస్తోంది. డీఎస్సీ వంటి నిరుద్యోగ సున్నిత అంశాలపై ఎటువంటి డాక్యుమెంటరీ ఆధారాలు లేకపోయినా, కోర్టుల్లో విచారణకు కూడా నిలబడే సాక్ష్యాలు చూపించలేకపోయినా.. జగన్ మైక్ ముందు చెప్పిన ప్రతిపాయింట్‌నూ కిందిస్థాయిలో బలవంతంగా మోయాల్సి రావడం వారి రాజకీయ అనుభవానికే అవమానకరంగా మారింది. ఆధారం లేని పోరాటం వల్ల ఎంపికైన 16,000 మందికి పైగా ఉపాధ్యాయులు, వారి కుటుంబాల ఆగ్రహానికి గురికావాల్సి వస్తోంది.తన స్వయంకృతాపరాధ నిర్ణయాలతో స్వయంగా నెత్తిపై చేయి పెట్టుకునే భస్మాసుర రాజకీయాన్ని జగన్ నడుపుతుంటే, సీనియర్లు తెలిసీ తెలియక అందులో భాగస్వాములు అవుతున్నారనేది నిగ్గు తేలిన నిజం. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా సజ్జల రామకృష్ణారెడ్డి నెట్‌వర్క్ చెప్పినట్లే వినాల్సి వచ్చిందని, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా సరే అదే తీరు కొనసాగుతోందని అంతర్గత మధనం వ్యక్తమవుతోంది. దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో సంపాదించుకున్న గుర్తింపును, ఇమేజ్‌ను ఒకే వ్యక్తి రాజకీయ ఆధిపత్యం, వ్యర్థ రాజకీయ ఎజెండాల కోసం ధారపోయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నకు వారి వద్ద సమాధానం లేదు.ఇంత బతుకు బతికి సొంత రాజకీయాన్ని, స్వయంప్రతిపత్తిని పక్కనబెట్టి జగన్ రెడ్డి వద్ద ఈ రకంగా డీలా పడిపోవడానికి వారి మనసు ఎలా ఒప్పుతుందోగానీ, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే వారి రాజకీయ జీవితాలకు ఇది తీవ్రమైన నష్టం చేకూరుస్తుంది. అధినేత చెప్పే తప్పుడు కథనాలకు మద్దతుగా ప్రెస్ మీట్లు పెట్టడం ఆపి, ఇప్పటికైనా తమ రాజకీయ వ్యూహాలను సమీక్షించుకోవాల్సిన తక్షణం ఆసన్నమైంది. సమాజంలో తమకున్న గౌరవాన్ని కాపాడుకోవడానికైనా లేదా ప్రత్యామ్నాయ రాజకీయ దారులు చూసుకోవడానికైనా ఈ సీనియర్ నాయకులు మౌనం వీడాల్సిన అవసరం ఉంది.

**సాంకేతిక అవకతవకలు, అక్రమాలు**

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, రికార్డు స్థాయిలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన మెగా డీఎస్సీపై ప్రతిపక్షం ఆది నుంచి ఆరోపణలు గుప్పిస్తూనే ఉంది. అయితే ఆ ఆరోపణల్లో ఒక్కటంటే ఒక్క బలమైన చట్టబద్ధమైన ఆధారాన్ని కూడా వైసీపీ బయటపెట్టలేకపోయింది. సాంకేతిక అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఎన్ని కథనాలు అల్లినా, నిరుద్యోగులు గానీ, పరీక్ష రాసిన వేలాది మంది అభ్యర్థులు గానీ వాటిని నమ్మే పరిస్థితి లేదు. న్యాయస్థానాలను ఆశ్రయించి పక్కా సాక్ష్యాధారాలతో సీబీఐ విచారణ కోరడంలో ఆ పార్టీ తరఫు నేతలు ఘోరంగా విఫలమయ్యారు. కోర్టుల్లో నిలబడని, ఆధారాలు సమర్పించలేని కథనాలతో వీధుల్లో రచ్చ చేయడం వల్ల ఆ పార్టీ చేస్తున్నది ప్రజాపోరాటం కాదని, కేవలం ఒక కుట్రపూరిత తప్పుడు రాజకీయం అని సామాన్య ప్రజలకు సైతం అర్థమైపోయింది.అన్నింటికంటే ముఖ్యంగా, ఈ ఉనికి లేని వివాదం వల్ల వైఎస్సార్సీపీ సమాజంలో తీవ్ర ప్రతికూలతను మూటగట్టుకుంటోంది. మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన దాదాపు 16,347 మంది ఉపాధ్యాయులు, వారి వెనుకున్న వేలాది కుటుంబాలు ఇప్పుడు ప్రతిపక్ష వైఖరిపై తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నాయి. దశాబ్దాల కష్టంతో, పారదర్శకమైన పోటీలో తమ ప్రతిభతో ఉద్యోగాలు సాధిస్తే, తమ అర్హతలను, ఆత్మగౌరవాన్ని పదేపదే శంకిస్తూ పొలిటికల్ మైలేజ్ కోసం వాడుకోవడాన్ని ఆ ఉపాధ్యాయ లోకం సహించలేకపోతోంది. రాయలసీమ నుంచి మొదలై కోస్తాంధ్ర వరకు ఈ ఉద్యోగ విజేతలు ఉపాధ్యాయ ఆత్మగౌరవ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రతిపక్ష వైఖరిని ఎండగడుతున్నారు.ప్రజాబలం తోడుకాకపోగా, యువత నుంచి మద్దతు లభించకపోగా, పైగా ఎంపికైన 16 వేలకు పైగా కుటుంబాల నుంచి తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకోవడం రాజకీయంగా ఎంత పెద్ద వ్యూహాత్మక తప్పిదమో స్పష్టమవుతోంది. రాలగొట్టుకోవడానికి ఏ రాయి అయితే ఏమిటి అన్నట్లుగా ఆలోచన లేకుండా ఒక ప్రతికూల అంశాన్ని పదేపదే పట్టుకుని వేలాడటం వల్ల వైసీపీకి లభించే రాజకీయ లబ్ధి సున్నా సరేకదా, ఉన్న అరకొర క్రెడిబిలిటీని కూడా నట్టేట ముంచేస్తోంది. ప్రజామోదం లేని ఇటువంటి వ్యర్థ పోరాటాల వల్ల ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి పడకపోగా, ప్రతిపక్షం తన సొంత ఓటు బ్యాంకునే మరింత దూర చేసుకుంటోందనేది అసలు నిజం

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డినీ కలిసిన మంత్రాలయం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు గౌతమ్



**కౌతాళం ఆగస్టు 11 ప్రజా జ్యోతి** వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంత్రాలయం నియోజక వర్గం సోషల్ మీడియా అధ్యక్షులు గౌతమ్ తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి అన్న గారు ఎలా ఉన్నారని అడగడం జరిగింది. అదేవిధంగా అక్రమ అరెస్టులు,తప్పుడు కేసుల పై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం మంత్రాలయం నియోజక వర్గం సోషల్ మీడియా అధ్యక్షులు గౌతమ్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డికు,వై.ప్రదీప్ రెడ్డికు,స్టేట్ సోషల్ మీడియా ఆర్గనైజర్ అంజిరెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అంగన్వాడీ టీచర్లకు 'జ్ఞాన జ్యోతి' శిక్షణ కార్యక్రమం



**దువ్వూరు,ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ మంగళవారం అంగన్వాడీ టీచర్ల కు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని డిప్యూటీ హరికృష్ణ,ఎంఈఓ భాస్కర్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లు చిన్నారుల ప్రాథమిక విద్య, భాషా వికాసం, మానసిక--శారీరక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శిక్షణలో అందించే ఆధునిక బోధనా పద్ధతులు, ఆటల ద్వారా అభ్యసనం, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను అంగన్వాడీ టీచర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న అంగన్వాడీ టీచర్లకు శిక్షణ బృందం ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ, ప్రాక్టికల్ కార్యకలాపాలు మరియు వినూత్న బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నారు.చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే "జ్ఞానజ్యోతి" శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన "జ్ఞానజ్యోతి" అంగన్వాడీ టీచర్ల శిక్షణ కార్యక్రమని తెలిపారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్‌వైజర్లు సౌజన్య ,కళావతి,వరలక్ష్మి , డిఆర్పిలు సుబ్బారెడ్డి, విజయభాస్కర్,రమేష్, మండలంలోని అంగన్వాడీ టీచర్లు హాజరయ్యారు.

## అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ



**సీకే దిన్నె ప్రజాజ్యోతి :** సీకే దిన్నె జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ--2 రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు ఆధార్‌శిల, నవచేతన తదితర అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. చిన్నారుల అభివృద్ధి, విద్యాబోధన, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కేఆర్పీలు చిట్టిబాబు, అనిల్‌కుమార్, కరుణాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, వెంకటలక్ష్మి, నాగరత్నతో పాటు పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్సీపై ఒంటరి పోరు

**గుంటూరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డీఎస్సీ 2025 పై ఉద్యమం చేపడుతోంది. అయితే ఈ ఉద్యమం విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏం ఆశిస్తుందో తెలియడం లేదు కానీ.. ప్రజల్లోకి ఈ అంశం వెళ్లడం లేదు. పైగా కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి. సమాజంలో అస్థిరతను, గందరగోళాన్ని సృష్టించేందుకే డీఎస్సీ పై విష ప్రచారం చేస్తున్నారు అంటూ కొంతమంది మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకించే న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ సైతం ఈ విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీరును తప్పుపట్టారు. ఇప్పుడు జాతీయ పార్టీ కాంగ్రెస్ సైతం దీనిని తీవ్రంగా తప్పుపడుతోంది. వేలాదిమంది ఉపాధ్యాయుల్లో అశాంతి నింపడమే అవుతుందని తేల్చి చెబుతోంది. ప్రజా సమస్యలు గాలికి వదిలి డీఎస్సీ 2025 పై విషం చిమ్మడంపై తీవ్రస్థాయిలో ఆక్షేపిస్తోంది. కేంద్ర మాజీమంత్రి చింతామోహన్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోపాటు జగన్మోహన్ రెడ్డి తీరుపై మండిపడ్డారు. ఇంత జరిగాక కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోంది.సమకాలీన అంశాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తుంటారు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డీఎస్సీ పై ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. అదే సమయంలో వేలాది మంది ఉపాధ్యాయులు కర్నూలు కొండారెడ్డి బురుజు సెంటర్ పై ఆత్మగౌరవం పేరుతో నిరసన చేపట్టారు.

# కూనవరంలో జనసేన దూకుడు.. స్థానిక ఎన్నికలకు కేడర్ సిద్ధం

**ఏజెన్సీ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ పెద్దపీట కూనవరం మండలంలోని 16 పంచాయతీల్లో పోటీకి సై**

**గ్రామస్థాయి నుంచే జనసేన కార్యచరణ.. కూనవరంలో స్థానిక సమరానికి సన్నద్ధం**





**కూనవరం, ఆగస్టు 11: ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని కూనవరం మండల జనసేన పార్టీ నాయకులు అన్నారు. అర్ధ శతాబ్ద కాలంగా రహదారులు లేని ప్రాంతాలకు సైతం రోడ్లు నిర్మిస్తున్న ఘనత పవన్ కళ్యాణ్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. కూనవరం మండల జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలిపారు. మండలంలోని 16 పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 8 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. పోటీ చేసే ప్రతి స్థానంలో గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు కార్యాచరణ ప్రారంభించారని తెలిపారు. ప్రతి గ్రామంలో జనసేన జెండా ఎగరేలా జనసైనికులు, వీర మహిళలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి పంచాయతీ సచివాలయం వద్ద పంచాయతీ అధికారులు కొత్త ఓటర్ల జాబితాలను అధికారికంగా అందుబాటులో ఉంచారని తెలిపారు. స్థానిక జనసేన నాయకులు ఓటర్ల జాబితాలను తీసుకుని క్షుణ్ణంగా పరిశీలించి, గ్రామాల్లోని కార్యకర్తలకు ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌పై దిశానిర్దేశం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కూనవరం వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, జనసేన మాజీ మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర, మాజీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ, అనిల్, యాలం శ్రీకాంత్, శ్రీరామ్, పండు, కోడి సంతోష్, అరవ కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్యా బోధనే ధ్యేయం

**కేజీబీవీలో 'జ్ఞాన జ్యోతి' 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు శిక్షణ ప్రారంభం**

**జ్యోతి ప్రజ్వలన చేసిన ఎంఈఓ-2 ఎస్. రాజులు, సీడీపీఓ పి. అరుణ**

**నూతన విద్యా విధానానికి అనుగుణంగా బోధనా పద్ధతులు**




**ఎటపాక, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):**ఁఅంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సమగ్రమైన, నాణ్యమైన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'జ్ఞాన జ్యోతి' అంగన్వాడీ కార్యకర్తల 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు (సంవత్సరం 2 3) శిక్షణా తరగతులు మంగళవారం ఎటపాకలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి-2 ఎస్. రాజులు, ఐసీడీఎస్ సీడీపీఓ పి. అరుణ జ్యోతి ప్రజ్వలన చేసి మొదటి రోజు శిక్షణా తరగతులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 ఎస్. రాజులు మాట్లాడుతూ.. మారిన నూతన విద్యా విధానానికి అనుగుణంగా కార్యకర్తలు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ ఆరు రోజుల శిక్షణా తరగతులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఆటలు, పాటలు, కథలు మరియు వివిధ రకాల సృజనాత్మక కృత్యాల ద్వారా ఆసక్తికరంగా నాణ్యమైన పునాది విద్యను అందించాలని కోరారు. అనంతరం సీడీపీఓ పి. అరుణ మాట్లాడుతూ.. శిక్షణలో పొందిన మెళకువలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల వ్యక్తులు పి. కిరణ్, ఎస్. శ్రీను, వై. రవిలతో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పావని, రాధ మరియు పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిమళ అనే పేరు.. పరిచయం ఒక ప్రత్యేక అనుభూతి

**- వెంకటలక్ష్మి**

**-కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ**




**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: ఆగస్టు 11:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: తెలుగుదేశం పార్టీ నాయకురాలు అంగన్వాడి మహిళా సాధికారత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకటలక్ష్మి మాట్లాడుతూ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఆమె మాట్లాడుతూ కొన్ని పరిచయాలు అనుకోకుండా మొదలవుతాయి కానీ కాలం గడిచేకొద్దీ అవి ఆత్మీయ అనుబంధాలుగా మారుతాయి. మరికొందరు వ్యక్తులు తమ మాటలతో కాకుండా మంచితనం వ్యవహారశైలి ఆప్యాయతతో మనసులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు అలాంటి ప్రత్యేకమైన వ్యక్తిత్వమే రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళాకు చెందినదని పరిమళ అనే పేరు ఒక పరిచయం కావచ్చు కానీ ఆ పరిచయంలో కనిపించే ఆత్మీయత మాత్రం ఒక ప్రత్యేకమైన అనుభూతి కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పరిమళ జన్మదినం సందర్భంగా ఆత్మీయులు స్నేహితులు అభిమానులు శ్రేయోభిలాషులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఆమె జీవితంలో ఈ జన్మదినం మరెన్నో మధుర జ్ఞాపకాలకు నాంది కావాలని భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు రాజకీయ ప్రస్థానంలో పదవి ఒక గుర్తింపును ఇవ్వొచ్చు.. కానీ ప్రజల మధ్య నిలిచే అసలైన గుర్తింపు మాత్రం మనిషి ప్రవర్తనతోనే ఏర్పడుతుంది. ప్రజలతో కలిసిమెలిసి ఉండటం అందరినీ ఆత్మీయంగా పలకరించడం తన చుట్టూ ఉన్నవారికి గౌరవం ఇవ్వడం వంటి లక్షణాలు కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వ్యక్తిత్వంలో ప్రత్యేకంగా కనిపిస్తాయని ఆమెను దగ్గరగా పరిచయం ఉన్నవారు చెబుతున్నారు రాజకీయాల్లో పరిచయాల కంటే నమ్మకం ముఖ్యం నమ్మకం కంటే ఆత్మీయత మరింత విలువైనది ఈ రెండింటినీ తన ప్రస్థానంలో నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న వ్యక్తిగా కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళను పలువురు అభివర్ణిస్తున్నారు రాజకీయంగా భిన్నమైన పరిస్థితులు ఎదురైనా తన చుట్టూ ఉన్నవారితో స్నేహపూర్వకంగా మెలగడం అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లే స్వభావం ఆమెకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చిందని చెబుతున్నారు స్నేహం అంటే కేవలం పలకరింపు కాదు అవసరమైన సమయంలో ఒకరికొకరు అండగా నిలవడం ఈ భావనకు విలువనిచ్చే వ్యక్తిగా కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళను ఆమె స్నేహితులు ఆత్మీయులు గుర్తుచేసుకుంటారు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మెలగడం ఎదుటివారి మాటకు విలువ ఇవ్వడం సమస్యను ఓపికగా వినడం వంటి లక్షణాలు ఆమెను మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని వారు అంటున్నారు అందుకే కొన్ని రాజకీయ పరిచయాలు క్రమంగా స్నేహాలుగా మారుతాయి కొన్ని స్నేహాలు కాలంతో పాటు మరింత బలమైన అనుబంధాలుగా మారుతాయి కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళతో పరిచయం ఉన్న పలువురి మాటల్లోనూ ఇదే ఆత్మీయత కనిపిస్తుందని శ్రేయోభిలాషులు పేర్కొంటున్నారు ప్రజా సేవలో కూడా పదవి లో ఉన్న బాధ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు సాగడం ఆమె వ్యక్తిత్వంలోని మరో ముఖ్యమైన కోణం కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా లభించిన బాధ్యతను ఒక పదవిగా మాత్రమే కాకుండా.. సమాజానికి ఉపయోగపడే అవకాశంగా భావిస్తూ కురుబ సమాజ సంక్షేమం అభ్యున్నతికి తన వంతు కృషి చేయాలని ఆమె శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తికి ప్రజలతో ఉండే అనుబంధమే అసలైన బలం ప్రజల మాట వినడం వారి అభిప్రాయాలకు విలువ ఇవ్వడం అవసరమైన సమయంలో తన వంతు సహకారం అందించడం ద్వారా ప్రజా సేవకు నిజమైన అర్థం చేకూరుతుందని పలువురు పేర్కొంటున్నారు ఈ దిశగా కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ తన ప్రస్థానాన్ని మరింత విస్తరించాలని రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించాలని తనను అభిమానించే వారు కోరుతున్నారు అనీ పదవి ఒక గుర్తింపును ఇస్తుంది మనుషుల హృదయాల్లో స్థానం సంపాదించేది మాత్రం మన ప్రవర్తనే అనే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళలో కనిపించే సౌమ్యత ఆత్మీయత స్నేహభావం అందరితో కలిసిపోయే స్వభావం ఆమెను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని ఆమెను పరిచయం ఉన్నవారు చెబుతున్నారు రాజకీయ జీవితంలో ముందుకు సాగుతున్నప్పటికీ వ్యక్తిగత సంబంధాలకు విలువ ఇవ్వడం స్నేహాలను గౌరవించడం తనతో ఏర్పడిన అనుబంధాలను నిలబెట్టుకోవడం ఆమె వ్యక్తిత్వంలోని అందమైన కోణంగా అభివర్ణిస్తున్నారు జన్మదినం అనేది కేవలం మరో సంవత్సరం పూర్తయిన రోజు కాదు ఇప్పటివరకు సాగిన జీవిత ప్రయాణాన్ని ఒక్కసారి గుర్తుచేసుకుని రాబోయే రోజులకు కొత్త ఆశలు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ఒక అందమైన సందర్భం పరిమళ జీవితంలో ఈ జన్మదినం కూడా అలాంటి ఒక కొత్త అధ్యాయానికి నాంది కావాలని శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు రాజకీయంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రజా సేవలో మరింత మంచి పేరు సంపాదించాలని కురుబ సమాజానికి మరింత సేవ చేసే అవకాశం కలగాలని స్నేహితులు అభిమానులు ఆత్మీయులతో ఉన్న అనుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నారు జీవితంలో ఎన్ని బాధ్యతలు పెరిగినా తనలోని ఆత్మీయత మంచితనం స్నేహభావం మాత్రం ఎప్పటికీ అలాగే ఉండాలని ఆకాంక్షిస్తున్నారు కొన్ని పేర్లు కేవలం వినిపిస్తాయి కొన్ని పేర్లు గుర్తుండిపోతాయి కొన్ని పరిచయాలు కాలంతో కలిసి సాగుతాయి మరికొన్ని పరిచయాలు మనసులోనే నిలిచిపోతాయి " పరిమళ" అనే పేరు కూడా అలాంటి ఒక ప్రత్యేకమైన పరిచయానికి ప్రతీకగా నిలవాలి

ఈ జన్మదినం ఆమె జీవితంలో మరపురాని జ్ఞాపకంగా మిగలాలని రాబోయే ప్రతి సంవత్సరం గతం కంటే మరింత ఆనందాన్ని గౌరవాన్ని విజయాన్ని అందించాలని రాజకీయ ప్రస్థానంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలుగుదేశం పార్టీ నాయకులు అంగన్వాడి మహిళా సాధికారత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకటలక్ష్మి తెలియజేశారు

## ఆషాడ మాస సుంకల పరమేశ్వరి.అమ్మవారి బోనాల ఉత్సవాలు




ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పామిడి మండలం గజరాంపల్లి గ్రామం లో వెలిసిన సుంకులపరమేశ్వరి అమ్మవారి ఆషాడమాస బోనాల ఉత్సవం అత్యంత వైభవంగ నిర్వహించారు. చివరి మంగళవారం బోనాలు, పూల గంపలు, గాజుల గంపలు, ఒడిబియ్యం గంపలను భక్తులు తలపై ఉంచుకొని డప్పు వాయిద్యల నడుమ చిందులు వెస్తూ అంగ రంగ వైభవంగా ఊరేగింపు తో ఆలయానికి చేరుకున్నారు. పూజారి సుధాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మహా మంగళ హారతి గావించి వచ్చిన వారికి పూజారి అన్నదానం చేశారు. ఉదయం మూల విరాట్ అభిషేక అర్చనలు చేశారు

## రెండేళ్ల కూటమి ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని ప్రజలకు వివరించిన డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సూచనల మేరకు మంగళవారం గుంతకల్లు పట్టణంలోని 23వ వార్డు, 95వ బూత్‌లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. సామాజిక పింఛన్లను పెంచి ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్న విధానాన్ని వివరించారు. అలాగే ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాసులు, చిట్టమ్మ, అనిత, దబ్బర నారాయణ, వాల్మీకి కదిరప్ప, బాషా ఖాన్, విజయ్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తపాలా ముద్రతో బాపట్లకు ప్రచారం




**బాపట్ల ఆగస్టు 11(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బే ఆఫ్ బాపట్ల పర్యాటక ప్రాజెక్టుకు తపాలా శాఖ ద్వారా విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. మంగళవారం కలెక్టర్‌ను కలిసిన తెనాలి డివిజన్ తపాలా శాఖ అధికారులు బే ఆఫ్ బాపట్ల లోగోతో రూపొందించిన పిక్చర్ పోస్ట్‌కార్డులు, మై స్టాంప్, మీడియా పోస్ట్ తదితర ఉత్పత్తులను వివరించారు.పర్యాటక ప్రాంతాలకు తపాలా ఉత్పత్తుల ద్వారా ప్రచారం కల్పించడం మంచి పరిణామమని కలెక్టర్ అన్నారు. పాస్ పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాలు తదితర ఉత్పత్తులపై బే ఆఫ్ బాపట్ల ప్రచారానికి అనుమతి కోరగా వెంటనే ఆమోదం తెలిపారు. అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. భవిష్యత్ లో ఎంఎస్ఎంఈలు, ఇతర వాటాదారుల సమావేశాలకు తపాలా శాఖ ప్రతినిధులను ఆహ్వానిస్తామని తెలిపారు.కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు ఎస్ఎస్ఏవీకే కుమార్, జె. మధుసూదన్, సాంబశివరావు, శివయ్య శేఖర్, జె. నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లినరీ సమావేశంను జయప్రదం చేయండి.

కరపత్రం విడుదల




**నంద్యాల( ఆళ్లగడ్డ):ఆగస్టు11 ప్రజాజ్యోతి ఆళ్లగడ్డ :** పాణ్యంలోని షాదీఖానాలో ఈనెల 20న నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని బస్టాండ్ ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారని ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20న నిర్వహించనున్న జిల్లా ప్లినరీ సమావేశంలో విద్యారంగ సమస్యల పరిష్కారంపై చర్చించి పోరాటాలకు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు మున్నా, ఓబులేష్, సాగర్, బాబు, తేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా బరిలో బాపట్ల పోలీస్ మెరుపు



**బాపట్ల, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీస్ విధుల్లోనే కాదు. క్రీడా బరిలోనూ సత్తా చాటాలి. నరేంద్ర వంటి ప్రతిభావంతులు బాపట్ల పోలీస్ శాఖకు గర్వకారణం అని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ అన్నారు. జాతీయ స్థాయిలో వరుస పతకాలతో బాపట్ల జిల్లా పోలీస్ ఖ్యాతిని చాటుతున్న కానిస్టేబుల్ వి.నరేంద్రను మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అభినందించి సత్కరించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే పోలీస్ సిబ్బందికి శాఖ తరఫున పూర్తి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.జాతీయ స్థాయి పోటీల్లో నరేంద్ర వరుస విజయాలు సాధించడం విశేషంగా నిలిచింది. హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీబీ ఇండోర్ స్టేడియంలో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జూలై 23 నుంచి 30 వరకు జరిగిన 11వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్--2026లో పెన్‌చాక్ సిలాట్ (110 కేజీలు) విభాగంలో స్వర్ణ పతకం, వుషు (100 కేజీలు) విభాగంలో కాంస్య పతకం సాధించారు.వుషు విభాగంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖకు తొలి జాతీయ పతకం సాధించిన ఘనత కూడా నరేంద్రకే దక్కింది. దీంతో రెండేళ్ల వ్యవధిలో వివిధ జాతీయ స్థాయి పోటీల్లో నరేంద్ర సాధించిన పతకాల సంఖ్య ఏడుకు చేరింది.తాజా విజయాలతో నరేంద్రకు మరో అరుదైన అవకాశం లభించింది. 2027 మార్చిలో ఆస్ట్రేలియాలో జరగనున్న ప్రతిష్ఠాత్మక వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌కు ఆయన ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో పతకాలతో మెరిసిన నరేంద్ర.. ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై బాపట్ల పోలీస్ పేరు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు.క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. విధుల్లో ఒత్తిడిని అధిగమించేందుకు కూడా క్రీడలు దోహదపడతాయని తెలిపారు. నరేంద్ర విజయాల నుంచి స్ఫూర్తి పొంది ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది కూడా క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ కృష్ణంరాజు, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 120 రోజుల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం..



**కోవెలకుంట్ల:ఆగస్టు=11 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలోని ప్రజా పరిషత్ ఉర్దూ స్కూల్ నందు అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి పేరిట ప్రత్యేక శిక్షణను మండల సూపర్వైజర్ పీవీ శివమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి కోవెలకుంట్ల మండల ఎంఈఓ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి , డిఆర్పిలు శ్రీనివాసులు, గుర్రప్ప సుబ్బారెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్య బోధన విధానంలో భాగంగా బోధన తీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము రెండు విధాలుగా జరుగునని మొదటి విడతగా 11-8 -2026 నుండి 13. 8.2026 వరకు మూడు రోజులు జరుగుతుంది అని. రెండవ విడత 22. 8 .2026, 24.8. 2026, 26. 8. 2026 మూడు రోజులు జ్ఞాన జ్యోతి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి మండల సూపర్వైజర్ పివి శివమ్మ, మండల ఎంఈఓ శ్రీ వెంకటసుబ్బయ్య, గవర్నమెంట్ ఉర్దూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీ సుజాత అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## 24.8. 2026120 రోజుల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం..



**కోవెలకుంట్ల: సంజామల :ఆగస్టు=11 ప్రజాజ్యోతి** మండలం లోని ప్రజా పరిషత్ స్కూల్ నందు అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి 120 రోజుల్లో అవగాహన కార్యక్రమం పేరిట ప్రత్యేక శిక్షణను మండల సూపర్వైజర్ శ్రీ జి శాంత గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి డిఆర్పి లు బి కిరణ్, వై నాగేశ్వరుడు, ఆయాజ్, హుస్సేన్ లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్య బోధన విధానంలో భాగంగా బోధన తీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము రెండు విధాలుగా జరుగునని మొదటి విడతగా 11-8 -2026 నుండి 13. 8.2026 వరకు మూడు రోజులు జరుగుతుంది అని. రెండవ విడత 22. 8 .2026, 24.8. 2026, 26. 8. 2026 మూడు రోజులు జ్ఞాన జ్యోతి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.మొదటి విడత శిక్షణలో చిన్నారుల మేధో అభివృద్ధి పై అవగాహన కల్పిస్తారు. రెండవ దశలో శారీరక అభివృద్ధి మూడో దశలో భాషాభివృద్ధి 4 దశలో సాంస్కృతిక సృజనాత్మక పెంపు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి మండల సూపర్వైజర్ జి.శాంత డిపిఆర్ లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### గొడ్డలి పార్టీని శాశ్వతంగా సమాధి చేయండి.

### పాలకొల్లులో ఆక్వా రైతులకు కృతజ్ఞత సభలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు.

**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 11.** రాష్ట్రంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్రంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన గొడ్డలి పార్టీని శాశ్వతంగా సమాధి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెంనాయుడు పిలుపునిచ్చారు. పాలకొల్లు బ్రాడీపేట శ్రీ రామచంద్ర గార్డెన్ ఆవరణలో మంగళవారం జరిగిన ఆక్వా రైతుల కృతజ్ఞతా సభలో ఆక్వా రంగానికి జోన్, నాన్ జోన్ తో సంబంధం లేకుండా విద్యుత్ యూనిట్ కి రూపాయి 50 పైసలకు ఇవ్వటానికి ప్రభుత్వం ఇచ్చిన జీవో ను మంత్రులు ఎమ్మెల్యేలు ఆక్వా రైతులు నాయకుల సమక్షంలో మంత్రి అచ్చెంనాయుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రి అచ్చెంనాయుడు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం ఎంతో ఆనందం కలిగించిందని తాము మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తున్న తరువాత రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని పరిస్థితి ఏర్పడితే తమకు చెడ్డపేరు వస్తుందేమోనని తమకు భయం పట్టుకుందని మంత్రి అచ్చెంనాయుడు వెల్లడించారు. అధికారంలోకి వచ్చే నాటికి ప్రభుత్వం చేతిలో చిల్లి గవ్వ లేదని ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని పదవి విరమణ చేసిన వారికి పింఛన్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోడ్పాటు రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టు ఎక్కించాయన్నారు. అధికారం లోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఎన్నికల హామీలను 95 శాతం అమలుపరచామన్నారు రాజ్యంలో చంద్రబాబునాయుడు మానస పుత్రిక ఆక్వా రంగమని చంద్రబాబు నాయుడు 1994లోనే ఆక్వా రంగంపై దృష్టి పెట్టిన సంగతి ఈ తరం వారికి తెలియదని అన్నారు. ఆక్వా రైతులకు విద్యుత్తు యూనిట్కి 3-80 పైసలు ఉండేదని చంద్రబాబు నాయుడు రెండు రూపాయలకు తగ్గించారని తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ ఆక్వారంగంపై దృష్టి పెట్టలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన తర్వాత మంత్రుల సమావేశంలో ఆక్వా రైతులను కూర్చోబెట్టి మాట్లాడిన ప్రభుత్వం ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారంకు హామీ ఇచ్చారన్నారు. ఆక్వా రంగాన్ని రోల్ మోడల్ గా తయారుచేసి దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దుతామని మంత్రి అన్నారు. జగన్ ఇరిగేషన్ శాఖ పై గత ఐదేళ్ల పాలనలో ఒక పైసా ఖర్చు





చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదికి పూర్తిచేయటానికి సిద్ధం చేస్తున్నదన్నారు. ఉభయ గోదావరి జిల్లాలలో అన్ని కాలువలను కార్మికరించడానికి చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చి కాలువలను వేయి కోట్ల రూపాయలతో ఆవినీకరిస్తామని మంత్రి తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ శాఖా మంత్రిగా పలు అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. ఒక దుర్మార్గుడు ఈ రాష్ట్రంలో తిరుగుతున్నాడని ఒక మాట ఉంటే దానిని పది మాటలుగా చిత్రీకరిస్తున్నాడని అన్నారు. అమలు కానీ హామీలను ఇవ్వడంతో ప్రజలు నమ్మి 2019లో ఒక దొంగకు దోపిడీదారుకు అధికారం ఇచ్చి గొడ్డలి పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారని ఆ ప్రభుత్వం చేసిన అరాచకాలు అన్యాయాలు అందరూ చూడడం జరిగిందన్నారు. గొడ్డలి పార్టీకి మరలా అధికారం ఇస్తే రాష్ట్రాన్ని రాష్ట్ర భవిష్యత్ ని నాశనం చేస్తారని దాని వలన నష్టపోయేది రాష్ట్ర ప్రజానీకం అని మంత్రి తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఆక్వా రంగం రైతులకు 15 వేల కోట్ల రూపాయలు విద్యుత్తుకు సంబంధించిన సబ్సిడీ ఇస్తున్నామన్నారు. విద్యుత్తు లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి అవసరమైన చోట విద్యుత్తు ట్రాన్స్ఫార్మ్ లు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో 500 కోట్ల రూపాయలతో విద్యుత్తు సబ్ స్టేషన్ ల నిర్మాణం జరుగుతున్నదన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజానీకానికి 200 యూనిట్లు విద్యుత్తును ఉచితంగా ఇస్తున్నామన్నారు అక్వా రైతులు విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని మంత్రి సూచించారు. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ ఆక్వా యూనివర్సిటీని చిన్న భవనం లో ఏర్పాటు చెయ్యగా పెద్ద భవనం లోకి మార్చడం జరిగిందన్నారు.వైస్ ఛాన్సలర్ నియమాసం జరగాలని తెలిపారు. అమెరికాలో రొయ్య వాడకం ఎక్కువ శాతం ఉండగా మన దేశంలో రొయ్య వాడకం తక్కువ శాతం ఉందన్నారు. రొయ్య వాడకం శాతం పెరగాలన్నారు. అక్వా రంగానికి లేబర్ సమస్య ఎక్కువగా ఉన్నదని ఒరిస్సా బెంగాల్ ప్రాంతాల నుండి వచ్చిన వారు ఇక్కడ శాశ్వతంగా ఉండరని అన్నారు. అందువలన యంత్ర వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర జలమనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఆక్వా రంగం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రభుత్వం ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇచ్చి 11 వేల కోట్ల రూపాయలు భారం భరిస్తున్నదన్నారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడిన తర్వాత ఆక్వా రంగంలో వచ్చే సంపదను ప్రభుత్వం ప్రజలకు మేలు చేయటానికి వినియోగిస్తుందని అన్నారు ఆక్వారంగానికి ప్రభుత్వా ప్రభుత్వం చేస్తున్న మేలును ఆక్వా రైతులు గుర్తుంచుకోవాలన్నారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆక్వా, పొగాకు, వ్యవసాయం రంగాల రైతులను ఆదుకుంటుందనిఅన్నారు. కూరగాయల రైతులను వెన్నంటే ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు గుడివాడ ఎమ్మెల్యే వి రాము ఎమ్మెల్సీ సోము వీర్రాజు నర్సాపురం ఎమ్మెల్యే బందారు నాయక్ రాజోలు ఎమ్మెల్యే వరప్రసాద్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గ్రంధి వీరాంజనేయులు జిల్లా టీడీపీ అధ్యక్షులు మంతెన రామరాజు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ షణ్ముకి శ్రీనివాస్ ఫిషరీస్ కమీషన్ చైర్మన్ రాజశేఖరరాజు తమ సందేశాలను వినిపించారు. ఆక్వా రైతుల సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, సభ్యులు సభలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యే లను సత్కరించారు. జనసేన అసెంబ్లీ ఇన్చార్జ్ బోనం నరసయ్య, మాజీ ఎమ్మెల్యే పీతల సుజాత బిజెపి నాయకులు ఉన్న మట్ల కపర్థి యర్రంశెట్టి పద్మారావు ఆక్వా రైతులు కూటమి నాయకులు ఈ సభలో పాల్గొన్నారు.

# నాణ్యతలేని ఆహారం విక్రయిస్తున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి

### బయట మెరుపు.. లోన పురుగు అన్న తరహాలో కేవీఆర్ రెస్టారెంట్ నిర్వహణ

### ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టాలని సున్నం సంజయ్ డిమాండ్

**కూనవరం: ఆగస్టు 11, ప్రజా జ్యోతి** నాణ్యతలేని ఆహారాన్ని విక్రయిస్తూ వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సున్నం సంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం కూనవరం వచ్చిన సమయంలో ఆకలి వేయడంతో కేవీఆర్ రెస్టారెంట్‌లో మూడు పార్సిళ్లు ఆర్డర్ చేసినట్లు సంజయ్ తెలిపారు. కొంతసేపటి అనంతరం తిరిగి వచ్చి పార్సిళ్లు తీసుకుని తినేందుకు వెళ్లగా, వాటిని తెరిచి చూడగానే ఆహారం నుంచి పాడైపోయిన వాసన వచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో వెంటనే రెస్టారెంట్ సిబ్బందిని ప్రశ్నించినట్లు తెలిపారు.అయితే సమస్యను సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన తమతో చెఫ్ మాస్టర్ దురుసుగా ప్రవర్తించారని, తాము ఆదివాసీలమని కూడా చూడకుండా అవమానకరంగా మాట్లాడారని సంజయ్ ఆరోపించారు. “ఎవరికీ చెబుతారో వారికి చెప్పుకోండి” అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.నాణ్యతలేని ఆహారం తీసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. తమకు ఎదురైన అనుభవం మరెవరికీ ఎదురుకాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.




ఆదివాసీ ప్రాంత ప్రజలు కష్టపడి పనిచేస్తేనే జీవనాధారం పొందుతున్న పరిస్థితుల్లో, డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసే ఆహారం నాణ్యతలేనిదిగా ఉండటం బాధాకరమన్నారు. కూనవరం ప్రాంతంలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, ఆహార తయారీ విధానాలను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని సంజయ్ కోరారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే స్పందించి, ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని



విజ్ఞప్తి చేశారు.

## ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల సమస్యలను పరిష్కరించాలని ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తాకు వినతి

**గుంతకల్లు ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ఉన్న ఎంబీఏ మరియు ఎంసీఏ కళాశాలల సమస్య లను పరిష్కరించాలని మంగళవారం విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ కమిషనర్ అఫ్ హైయర్ ఎడ్యుకేషన్ భరత్ గుప్త ఐఏఎస్ ని మరియు జాయింట్ డైరెక్టర్ పద్మారావు ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎంబీఏ మరియు ఎంసీఏ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు కలిసి వినతిపత్రం ఇచ్చి చర్చించడం జరిగింది. ముఖ్యంగా డిగ్రీ హానర్స్ ఉత్తీర్ణులు అయినా విద్యార్థులను లెటరల్ ఎంట్రీ ద్వారా ఎంబీఏ మరియు ఎంసీఏ ప్రొఫెషనల్ కోర్స్ లలో డైరెక్ట్ గా రెండవ సంవత్సర ప్రవేశము పొందు టకు అనుమతి కోరడం జరిగింది. మరియు రాష్ట్రం లో కళాశాల ఇతర సమస్యల పై కూడా అధికారులతో చర్చించడం జరిగింది.ఈ సమస్యల పై వారు సానుకూలంగా స్పందించి తగిన నాయ్యం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇందుకు



కళాశాల మేనేజ్మెంట్స్ అసోసియేషన్ తరుపున కమిషనర్ ఆఫ్ హయ్యార్ ఎడ్యుకేషన్ శ్రీ భరత్ గుప్తా ఐఏఎస్ మరియు జాయింట్ డైరెక్టర్ పద్మరావు కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది. ఈ ఈ సమావేశంలో ఎస్ వి ఐ ఎస్ ఎంబీఏ మరియు ఎంసీఏ కళాశాల కరెస్పాండంట్ బలిజ ఓంకారప్ప, గుంతకల్లు. కడప స్పిరిట్ కళాశాల కరెస్పాండంట్ రవీంద్ర రావు, డైరెక్టర్ శ్రీ కాంత్, పివికేకే కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, అనంతపురం తిరుపతి వింగ్స్ కళాశాల కరెస్పాండంట్ జగదీష్, ప్రిన్సిపాల్ రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

**నేటి బాలలే రేపటి భావి భారత నాయకులు**

**సమాజ శ్రేయస్సుకు సమర్థవంతమైన నాయకత్వం అవసరం**

**వి.ఆర్.పురం ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు బాబురావు**



సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థి నాయకుల ఎన్నికలు

**ఎటపాక, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):** సమాజ శ్రేయస్సుకు, సమగ్ర అభివృద్ధికి ఉత్తమ నాయకత్వమే పునాది అని, విద్యార్థి దశ నుంచే పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వి.ఆర్.పురం ఎంఈఓ, సీతాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి భారతదేశానికి కాబోయే నాయకులని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం ఎటపాక మండలం సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో బాబురావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థి నాయకుడి (ఎస్పిఎల్) ఎంపిక కార్యక్రమం ఘనంగా జరిగింది. దేశంలో జరిగే సాధారణ ఎన్నికల నమూనాలోనే ప్రజాస్వామ్య బద్ధంగా, పూర్తి పారదర్శకంగా ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఎస్పిఎల్ ఎంపిక ప్రక్రియ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎంఈఓ బాబురావు మాట్లాడుతూ... సమాజంలో అవినీతి, అక్రమాలు, అన్యాయాలను నిర్మూలించడంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమైందని తెలిపారు. సమ సమాజ సంక్షేమానికి సమర్థులైన ప్రజాప్రతినిధులు అవసరమని, ఇటువంటి పాఠశాల స్థాయి ఎస్పిఎల్ ఎన్నికల ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ మరియు ఓటు హక్కు ప్రాధాన్యతపై పూర్తి అవగాహన పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, సునీత, వెంకటేశ్వర్లు, దేవత, శాంతికుమారి, రవి, సలోమి కుమార్, వెంకటేష్, లక్ష్మణరావు, అభిషేక్‌లతో పాటు విద్యార్థులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్ర తెలంగాణ రాధా-రంగ మిత్ర మండలి ఛారిటబుల్ ట్రస్ట్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి గా బొర్రా వీరబాబు ప్రమాణ స్వీకారం.



**ఆలమూరు,ఆగష్టు 11(ప్రజాజ్యోతి న్యూస్):** ఆంధ్ర తెలంగాణ రాధా-రంగ మిత్ర మండలి ఛారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన బొర్రా వీరబాబు ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాదు కూకట్ పల్లిలోని శ్రీ శ్రీ బ్యాంక్విట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ట్రస్ట్ అధ్యక్షులు వన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బొర్రా వీరబాబు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు వన్నాస పూర్ణచంద్రరావు వీరబాబు ని ఘనంగా సన్మానించారు. రాధా-రంగ మిత్ర మండలి ఛారిటబుల్ ట్రస్ట్ ఆశయ సాధనకు విశేష కృషి చేస్తానని వీరబాబు అన్నాడు. పలువురు నాయకులు బొర్రా వీరబాబు కు అభినందనలు తెలియజేశారు.

## ప్రతి గంటలకు 20 మంది చనిపోతున్నారు: గడ్కరీలి



**నంద్యాల:ఆగస్టు=11ప్రజాజ్యోతి** భారతదేశ రహదారి భద్రతా సంక్షోభంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు ఏటా దేశంలో 5 లక్షల రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది మరణిస్తున్నారని, ఇందులో 66% మంది యువకులేనని తెలిపారు. హెల్మెట్లు ధరించకపోవడం వల్ల గతేడాది 54,132 మంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. ప్రతి గంటకు 20 మంది చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు...

## జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ప్రారంభం..

శిక్షణ ఇస్తున్న ఎంఈఓ



**చాగలమర్రి , ఆగస్టు11( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్లకు ఐ సి డి ఎస్ నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శేషశైనా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య, సూపర్వైజర్ సుశీల పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈసీసీ జాతీయ విద్యా విధానం, శిశు అభివృద్ధి, పౌష్టికాహారం, ఆరోగ్య విద్యపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి అంగన్వాడి టీచర్లు హాజరయ్యారు.

## కాకినాడ జిల్లా కలెక్టరేట్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడిగా విజయ్‌కుమార్ ఏకగ్రీవం



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** కాకినాడ జిల్లా కలెక్టరేట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం. విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కాకినాడ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ భవనంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ప్రస్తుతం విజయ్‌కుమార్ జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన విజయ్‌కుమార్‌ను ఆయన ఛాంబర్‌లో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అభినందించిన వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సవరపు చినపాపారావు, జిల్లా కార్యదర్శి ఖండవల్లి చంద్రశేఖర్, కాకినాడ సిటీ అధ్యక్షుడు ముక్కే రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఎరిగేరి హై స్కూల్ విద్యార్థుల ఘన విజయం

**విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయులు కృషికీ తోడైతే విజయాలు సొంతమవుతాయి... హెచ్ఎం.రమేష్ నాయుడు**



**కౌతాళం,ఆగస్టు 11 ప్రజా జ్యోతి** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరిగేరి విద్యార్థులు డిసెంబర్ 2025లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన బి.రజత,యు.నిఖిల్, ఎం.అజయ్ ముగ్గురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు సంవత్సరానికి 12,000 రూపాయలు చొప్పున స్కాలర్‌షిప్ లభిస్తుంది. ఈ విజయం విద్యార్థుల ప్రతిభకు, ఉపాధ్యాయుల కృషికి మరియు తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనంగా నిలిచింది. విద్యార్థుల విజయానికి ప్రత్యేకంగా కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు మరియు సైన్స్ ఉపాధ్యాయులు అదేవిధంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సహకరించిన ఇతర ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీరాములు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు రామలింగ, బసవరాజు,గిడ్డయ్య, చంద్రశేఖర్ తదితరులు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. "విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల కృషి తోడైతే విజయాలు సొంతమవుతాయి" అనే సందేశాన్ని ఎరిగేరి జడ్పిహెచ్ఎస్ విద్యార్థుల ఎన్ఎంఎంఎస్ విజయం చాటిచెప్పింది.

## రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి సంక్షేమం

**ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నందు జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య గారి కుమారులు యువ నాయకులు సతీష్ నాయుడు గారు...**



ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం ఉరుకుంద- తిమ్మాపురం గ్రామం నందు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు గారి అధ్యక్షతన ఇంచార్జ్ వర్యులు ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారి ప్రోత్సాహంతో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెండేళ్ల సుపరిపాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి లబ్ది గురించి ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను అందించి మై టిడిపి యాప్ నందు వివరాలు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ రెండేళ్లలో అన్నదాతకు శాశ్వత భూ సమస్యలకు పరిష్కారం చూపిస్తూ, రాజముద్రతో కూడిన పాస్బుక్ అందించామని,ప్రతి పిల్లవాడు చదువుకోవాలని తల్లికి వందనం పథకంతో తల్లి ఖాతాలో డబ్బులు జమచేస్తూ వితంతువు, వృద్ధులకు, డయాలసిస్ వ్యాధితో వ్యాధితో బాధపడుతున్న వారికి ఎన్టీఆర్ బరోసా పింఛన్లు ఇస్తూ ప్రతిజీవితానికి బరోసా నింపుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో యూనిట్ ఇంచార్జ్‌లు చిరంజీవి, చిన్న, వీరేష్, భీమయ్య, ఉలిగయ్య, మహాదేవ, నరసింహ, రాము, దొడ్డయ్య, రామలింగ, ఎన్టీఆర్ వీరేష్,వినోద్ మొదలగుకుటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## జగజ్జనని అమ్మవారికి చీరే సారే బోనాలు సమర్పించి కోటపాడు గ్రామస్తులు



**నంద్యాల (శిరివెళ్ల):ఆగస్టు=11 ప్రజాజ్యోతి** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన మహిళలు గ్రామస్తులు ప్రముఖులు ఆషాఢ మాసం శుభ సందర్భంగా నంద్యాలలో కొలువుదీరిన శ్రీ జగజ్జనని అమ్మవారికి పుట్టింటి చీర సారె బోనాలు సమర్పించారు. ఆధ్యాత్మికంగా సాంప్రదాయబద్ధంగా, మేళతాళాలు మంగళ వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్లి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆషాఢ మాసం హిందూ సంప్రదాయంలో అమ్మవారికి అత్యంత విశిష్టమైనది. ఈ మాసంలో అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు వంటి మంగళద్రవ్యాలను సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఇందులో భాగంగానే శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన మహిళలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో గ్రామం నుండి జగజ్జనని అమ్మ వారి ఆలయానికి చేరుకొని సాంప్రదాయ భక్తంగా భక్తిశ్రద్ధల మధ్య తమ ముక్కులను తీర్చుకున్నారు. సంప్రదాయ వస్త్రధార ణలో, భక్తి పాటలు అలపిస్తూ జయ జయ ద్వానాల మధ్య నంద్యాల పుర వీధులలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. కోటపాడుగ్రామ ప్రజలతోపాటు సమాజంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో దీవించాలని అమ్మవారిని పవిత్ర హృదయంతో ఆరాధించినట్లు తెలియజేశారు.

## క్షేత్రస్థాయి ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా రైతులకు శాస్త్రవేత్తల అవగాహన



ఎల్నినో ప్రభావంతో ఏర్పడు తున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు శాస్త్రీయ సలహాలు అందించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రం ఊటుకూరు (కడప) ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ చెన్నూరు సంయుక్త సహకారంతో మంగళ వారం చెన్నూరు మండలంలోని బలసింగనపల్లి గ్రామలో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్ నినో కారణంగా వర్ష బాగా పరిస్థితులు ఏర్పడినందువలన వరిపొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శిల్పకళ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి కృష్ణ విజ్ఞాన కేంద్రం, డాక్టర్ కృష్ణప్రియ సమన్వయకర్త ఏరువాక కేంద్రం, డా. కే. సాయి మహేశ్వరీ, శాస్త్రవేత్త సేద్యవిభాగం, డాక్టర్ ఎస్ మానస శాస్త్రవేత్త ఉద్యాన విభాగం సందర్శించడం జరిగింది. వర్షాలు లేకపోవడం వల్ల వరి పొలాల్లో ఉప్పుదనం/ లవణీయత తీవ్రంగా ప్రభావం చూపింది. ఆకులు ఎండిపోయే లక్షణాలు కనిపించాయి. నష్టాన్ని తగ్గించేందుకు జింక్ సల్ఫేట్ ఏ లీటరు నీటికి 2 గ్రా చొప్పున ఫోలియర్ స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. పంట నిర్వహణ, నీటి సంరక్షణ, పురుగు, తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను కాపాడుకోవాలని కోరారు. రైతుసేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## గొల్లప్రోలు బాలుర ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 'జ్ఞాన జ్యోతి' శిక్షణ ప్రారంభం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు బాలుర ఉన్నత పాఠశాల నందు అంగన్‌వాడీ కార్యకర్తలకు "జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్ కోర్సు" శిక్షణా కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. జాతీయ విద్యా విధానం ఎన్ ఈ పి .2020) మార్గదర్శకాలకు అనుగుణంగా, చిన్నారుల సమగ్రాభివృద్ధికి పునాది వేయడమే లక్ష్యంగా ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గొల్లప్రోలు మండల అభివృద్ధి అధికారి సెలేట్ రాజు, మండల విద్యాశాఖాధికారులు ఎం ఈ ఓ-1 శ్రీనివాస్, ఎం ఈ ఓ2 శివప్రసాద్,లు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు.

**ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యాలు:**

0 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానాన్ని పెంపొందించడం. ఆటపాటలతో కూడిన బోధన, ప్రాథమిక దశలోనే భాషపై పట్టు సాధించడం, ఆకర్షణీయమైన క్లాస్ రూమ్స్ మరియు ఆధునిక విద్యా విధానాలపై మెలకువలు నేర్పడం. ఈ అంశం ద్వారా 0 నుండి 3 సంవత్సరాల లోపు పిల్లల్లో అభివృద్ధి దశలను మెరుగుపరచడం. ఈ అంశం ద్వారా 3 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో సమగ్రాభివృద్ధి సాధించడం. సమగ్ర శిక్ష, మహిళా శిశు సంక్షేమ శాఖ, 'ప్రథమ్' సంస్థల సంయుక్త సహాయ సహకారాలతో ఈ 120 రోజుల సర్టిఫికెట్ కోర్సును దశల వారీగా నిర్వహించనున్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈ శిక్షణను అందిస్తారు. ఈ ప్రారంభోత్సవంలో శిక్షకులుగా వ్యవహరించిన ఉపాధ్యాయులు బొందడ నాగబాబు, ధూళిపూడి శ్రీకాంతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మానసదేవి, దేవకుమారిలు పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవసరమైన మెలకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంతో ప్రత్తి పంటలలో వచ్చు తెగుళ్లు పై అవగాహన కలిగి ఉండాలి

**బుట్టాయగూడెం ఆగష్టు 11((ప్రజాజ్యోతి):-** ఎల్ నినో ప్రభావం పై రైతులు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ శాస్త్ర వేత్తలు డా.కె ఫణి కుమార్,డా.ఎన్ నాగేంద్ర బాబు అన్నారు.మంగళవారం మండలంలోని రెడ్డిగణపవరం, బెడదనూరు గ్రామాలలో ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎల్ నినో కంబాట్ టీమ్ అయిన ఏలూరు ఏరువాక కేంద్రం,వ్యవసాయ పరిశోధనా స్థానం విజయరాయి,ఏలూరు జిల్లా శాస్త్రవేత్తలు డా. కె. ఫణి కుమార్, డా. ఎన్. నాగేంద్ర బాబు, బుట్టాయగూడెం మండల వ్యవసాయ అధికారి బాలాజీ సంయుక్తంగా పంటల మీద ఎల్-నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి క్షేత్ర సందర్శన చేపట్టారు.పంటల సాగుపై ఎల్ నినో ప్రభావంను అధిగమించడానికి శాస్త్రవేత్తల రైతులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. ఫణి కుమార్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో ప్రత్తి పంటల చిగుర్లు ఎండిపోయినట్లయితే,పంట కోలుకోవడానికి లీటరు నీటికి 10 గ్రా 13-0-45 కలుపుకొని పిచికారీ చేసుకోవాలని సూచించారు.బెట్ట పరిస్థితులలో రసం పీల్చే పురుగులు పచ్చ దోమ, తెల్ల దోమ, పెనుబంక ఉధృతి ఎక్కువ అవ్వడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు.వీటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా అసెటాఅంప్రిడ్ 0.2 గ్రా లేదా థాయా మిథాక్షామ్ 0.2 గ్రా లేదా ఎసిఫేట్ 1.5 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలుగా మినిములు, పెసలు, కందులు వేసుకోవాలని సూచించారు.డా. నాగేంద్ర బాబు మాట్లాడుతూ రైతులు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నెం. 1800 425 0430 సంప్రదించి వివిధ పంటలలో సమస్యలకు సలహాలను పొందవచ్చని, అలాగే పొందుపరిచిన యూట్యూబ్ లింక్ సబ్ స్క్రైబ్ చేసుకుని యూట్యూబ్ ద్వారా వివిధ పంటలలో రూపొందించిన సాంకేతికతను వీక్షించాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి బాలాజీ మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించుకుని లాభసాటి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మల్లీశ్వరి,రామకృష్ణ,ఎపి సిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు




## వజ్రకూటంలో ఇశీదేశమ్మ తల్లికి ఘనంగా బోనాల సమర్పణ

**కీర్తి సుభాష్ దంపతులచే ప్రత్యేక పూజలు**



**శంఖవరం: ఆగస్టు 11 (ప్రజాజ్యోతి న్యూస్)** వజ్రకూటం గ్రామంలో గ్రామదేవత శ్రీశ్రీ ఇశీదేశమ్మ తల్లికి భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. ముందుగా గ్రామంలోని రావిచెట్టు వద్ద ఉన్న దుర్గమ్మతల్లి ఆలయం వద్ద బోనాలను ఏర్పాటు చేసి, భక్తులు వాటిని ఎత్తుకుని గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. అనంతరం గ్రామ శివారులోని రామన్నపాలెం వద్ద ఉన్న శ్రీశ్రీ ఇశీదేశమ్మ తల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి వెంకట సుభాష్, హేమలత దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఇశీదేశమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి రాజు, వాసంశెట్టి సూర్య అర్జున్, కేళంగి దొరబాబు, కేళంగి సుబ్బారావు, కీర్తి మురళి, కీర్తి నాగేశ్వరరావు, యండపిల్లి వీరబాబు, నామ స్వామితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రతీ దళితపేట స్మశాన వాటికకు భూమిని కేటాయించాలి.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 11.**ప్రతీ దళితపేట స్మశాన వాటికకు రెండు ఎకరాల భూమిని కేటాయించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ డిమాండ్ చేసారు. పోడూరు మండలం కవిటం పాటిమీద, ఉత్తర పేట కు సంబంధించిన దళిత నాయకులు, కాలనీ వాసులు మంగళవారం కవిటం సచివాలయం వద్ద పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా జరిపారు. ఈ మేరకు సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ దళిత పేటకు రెండు ఎకరాలు భూమిని స్మశాన వాటికకు కేటాయించాలని, అందుకు జీవో నెం.1235 అమలు చెయ్యాలన్నారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి దళిత పేటల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ లైట్లు, కమ్యునిటీ హాళ్ళు నిర్మాణం చెయ్యాలన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని. దళిత యువకులకు స్వయం ఉపాధిని కల్పించాలని కోరారు.దళిత మహిళలను కించపరుస్తూ మాట్లాడే అహంకార భాషను అరికట్టాలన్నారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చెయ్యాలని,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ పునరుద్ధరించాలని కోరారు. శేఖర్, భీమారావు,మాజీ సర్పంచ్ మోహన్ రావు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చెయ్యాలన్నారు. కోనేరు రంగారావు కమీషన్ సిఫారసులు అమలు చేసి భూమి లేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేసారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చెయ్యాలన్నారు.దళిత దప్పుకళాకారులకు, చర్మకారులకు, చెప్పులు కుట్టుకొనే వారికి వృత్తి రక్షణ కల్పించాలని కోరారు. ఈనెల 24న కలెక్టరేట్ ధర్నాకు దళిత సంఘాలు కదలి రావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఐ శేఖరబాబు, బి భీమారావు, టి మోహనరావు, వై శ్రీను, టి సురేష్, ఎన్ లక్షణరావు, కిషోర్, బాలరాజు, చిట్టిబాబు, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి గారి విగ్రహ ఆవిష్కరణ



**నంద్యాల (ఉయ్యాలవాడ):ఆగస్టు=11 ప్రజాజ్యోతి** 27వ వర్ధంతి సందర్భంగా వెలుగోడు తెలుగుగంగ జలాశయం వద్ద ఏర్పాటు చేసిన రైతాంగం వేలాదిగా తరలివచ్చిన రైతులు, బుడ్డా కుటుంబ అభిమానులు ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ప్రారంభించిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి నాడు తెలుగుగంగ ప్రాజెక్ట్ తో రాయలసీమకు సాగునీరు అందించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ వన్ - ఆర్ తూమును ఏర్పాటు చేసి వెలుగోడు మండలంలో 15వేల ఎకరాలకు సాగునీరు అందించడంలో స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి గారి పాత్ర మరువలేం నాటికి, నేటికి శ్రీశైలం నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు అన్నింటికీ రూపుదిద్దింది బుడ్డా కుటుంబమే విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

## రామచంద్ర జ్ఞాన మిషన్ నందు మొక్కలు నాటే



**ప్రజా జ్యోతి చెన్నూరు, ఆగస్టు 11** సర్కిల్ వద్ద ఉన్న రామచంద్ర జ్ఞాన మిషన్ నందు మంగళవారము ఆశ్రమం సంబంధించిన ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు శ్రీనివాసులు, సివి భాస్కర్ రెడ్డి, సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి యు రామచంద్రారెడ్డి, గోపాల్ కృష్ణ మూర్తి, ఉమాదేవి, నాగేశ్వరమ్మ పావని మీరందరూ స్వచ్ఛందంగా వివిధ రకాల మొక్కలు నాటి వాటి బాధ్యతను వారు తీసుకున్నారు. పర్యావరణ రక్షణ కోసం వారు కృషి చేస్తున్నారు. వీరిని ఆ స్వామి నిర్వాకులు ఆశ్రమం నిర్వాకులు వాలంటీర్లు అభినందించారు అభినందించారు

# సేవకు స్టీరింగ్ మానవత్వానికి తొలి సంతకం

### 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

### అవయవదానంలో తొలి వ్యక్తిగా రిజిస్ట్రేషన్



**బాపట్ల ఆగస్టు 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సేవ అంటే ప్రసంగాల్లో చెప్పడం కాదు.. స్వయంగా ఆచరించి చూపించడమేనని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మరోసారి చాటిచెప్పారు. ఒకే రోజు బాపట్ల ఏరియా వైద్యశాలలో జరిగిన రెండు కార్యక్రమాల్లోనూ ఆయన తనదైన శైలిలో ముందడుగు వేశారు.ఏరియా వైద్యశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ (102) వాహనాలను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యతో కలిసి ప్రారంభించారు. ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే స్వయంగా వాహనం నడిపి అందులోని సౌకర్యాలను పరిశీలించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రసవం అనంతరం బాలింతలు, శిశువులను సురక్షితంగా ఇళ్లకు చేర్చడంలో ఈ వాహనాలు కీలక సేవలు అందిస్తాయని ఆయన తెలిపారు. పేద ప్రజలకు ఉచిత వైద్య రవాణా మరింత అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.అనంతరం నిర్వహించిన అవయవదాన పక్షోత్సవాల కార్యక్రమంలో అవగాహన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అంతటితో ఆగకుండా స్వయంగా తన ఆధార్ వివరాలను అందించి అవయవదానానికి తొలి వ్యక్తిగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రజలకు అవయవదానంపై అవగాహన కల్పించాలంటే ముందుగా ప్రజాప్రతినిధులే ఆచరించి చూపించాలనే సందేశాన్ని ఆయన ఇచ్చారు. అవయవదానం ద్వారా మరొకరి జీవితానికి కొత్త ఆశను అందించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అపోహలను వీడి స్వచ్ఛందంగా అవయవదానానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాతా శిశు సంక్షేమం, అవయవదానంపై ప్రజల్లో చైతన్యం కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పర్యటన వివరాలు ఇలా!..

**రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి!..**



**వి.ఆర్.పురం, ఆగష్టు11 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రంపచోడ వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిర్యాల శిరీషాదేవి, పర్యటన వివరాలు ఇలా! ఉదయం గంటలకు 9:00ల నుంచి 10:00 వరకు ములకలపల్లి, పంచాయతీలోని ములకనపల్లి పంచాయతీలోని, జల్లివారిగూడెం, కుంజవారి గూడెం, కొత్తపేట, ములకనపల్లి గ్రామాలలో తెలుగు దేశం పార్టీలోకి జాయినింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం గంటల నుండి 10 గంటల నుండి 11, గంటల వరకు కుందులూరు, పంచాయతీలో కుందులూరు, తెల్లవారిగూడెం, గ్రామాల్లో నిర్వహించే, అభివృద్ధి సంక్షేమం"ఇంటింటి తెలుగుదేశం" కార్యక్రమం,పార్టీ జాయినింగ్స్ లోపాల్గొంటారు. ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు, రామవరం పంచాయతీలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం, కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి సంక్షేమం'డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొంటారు.

**మధ్యాహ్నం 12 గంటల నుంచి 12:30 వరకు చిన్న మట్టపల్లి పంచాయతీలోని!..**

పత్తిపాక, చిన్నమట్టపల్లి గ్రామాల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమం, చింతరేగుపల్లి గ్రామంలో తెలుగుదేశంపార్టీ జెండా ఆవిష్కరణ, పార్టీ జాయినింగ్స్ కార్యక్రమం. మధ్యాహ్నం గం 1:00 నుండి మధ్యాహ్నం గం 2:30 నిమిషాలు వరకు రేఖపల్లి!.. రేఖపల్లి, పంచాయతీలోని ఉమ్మడివరం, అన్నవరం గ్రామాల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్లనమ్మకం అభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ ప్రచారం,మధ్యాహ్నభోజన విరామము.

**మధ్యాహ్నం గం 2: 30 ని నుండి గం 3:00 వరకు శ్రీరామగిరి గ్రామంలో!..**

శ్రీరామగిరి, గ్రామంలో గుండెపోటుతో మరణించిన నాళ్లరపు నవీన్, కుటుంబానికి పరామర్శ కార్యక్రమం.

**మధ్యాహ్నం గం 3:00 నుండి గం, 3:30 ని:ల వరకు రాజుపేట పంచాయతీలోని!..**

రాజుపేటకాలనీలో,కూటమి ప్రభుత్వంరెండేళ్ల నమ్మకంఅభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమం.

**మధ్యాహ్నం గం,:,3:30 ని,:ల నుండి సాయంత్రంగం 4:30 ని,:ల వరకు ఒడ్డిగూడెం గ్రామంలో!..**

వడ్డిగూడెం, గ్రామంలోకూటమి ప్రభుత్వం రెండేళ్లనమ్మకం అభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమం లలో పాల్గొంటారు. కావున కూటమి మండల పార్టీల అధ్యక్షులు, నామినేటెడ్ పదవులసభ్యులు,అనుబంధ కమిటీల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ, బూత్, యూనిట్ క్లస్టర్ ఇన్‌చార్జీలు, కూటమి పార్టీ శ్రేణులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా తెలియజేయడమైనది.

## గ్రామీణ ఉపాధికి చట్టబద్ధమైన భరోసా..

**125 రోజుల పనిదినాలే లక్ష్యం..**

**వికసిత్ భారత్--జీ రామ్ జీ చట్టంపై శంఖవరం మండలంలో శిక్షణ తరగతులు..**



**శంఖవరం: ఆగస్టు 11 (ప్రజాజ్యోతి న్యూస్)** గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్--జీ రామ్ జీ చట్టంపై శంఖవరం మండలంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాలకు ప్రతి ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతనంతో కూడిన ఉపాధికి చట్టపరమైన హామీ కల్పించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగాన్ని తగ్గించడంతో పాటు, కూలీలకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని సూచించారు. ఉపాధి పనుల ద్వారా గ్రామాల్లో శాశ్వత ఆస్తుల కల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కేవలం తాత్కాలిక ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని శాశ్వతంగా బలోపేతం చేసేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, వారికి అవసరమైన జాబ్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పర్వత రాజబాబు సూచించారు. ఉపాధి కోసం దరఖాస్తు చేసుకునే అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, పనులు కల్పించే విషయంలో చురుగ్గా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో నిరుద్యోగాన్ని తగ్గించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ఉపాధి పనుల్లో పారదర్శకత, నాణ్యత, అర్హతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శిక్షణలో చట్టంలోని ముఖ్యమైన అంశాలు, అర్హతలు, జాబ్ కార్డుల జారీ, ఉపాధి పనుల గుర్తింపు, అమలు విధానం తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధారా రమణ, ఎంపీటీసీ దడాల సతీష్, మండల పంచాయతీ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి.. ఏవో

క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో .....




**చాగలమర్రి , ఆగస్టు 11 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఎల్ నినో ప్రభావం వలన వర్షా బావ పరిస్థితులు ఏర్పడి సాగునీరు అందించే తెలుగు గంగా ప్రాజెక్టు సంబంధించిన ప్రధాన కాలువ క్రింద సాగునీరు అందించే అవకాశం లేదని ప్రభుత్వం తెలిపిందని ఏవో రంగ నేతాజీ తెలిపారు. మంగళవారం ఎంత గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఆర్తడి పంటలు సాగు చేయాలని సూచించారు. సాగు చేసిన వరి పంటకు తప్పనిసరిగా భీమా చేయించాలని కోరారు. నీటి ఎద్దడి ఏర్పడి దిగుబడి తగ్గితే బీమా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలన్నారు. అంట బీమా ఈనెల 15 వరకు ఉందని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## కౌతాళంలో టిడిపి ఇంటింటికి ప్రచారం




**కౌతాళం, ఆగస్టు 11 ప్రజా జ్యోతి** కౌతాళం టౌన్ లో మంగళవారం రోజున మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటికి టిడిపి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో కూటం ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని వారు తెలిపారు. ఇంటింటికి సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. డోర్ టు డోర్ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వారికి తెలియజేశారు.కుటమి ప్రభుత్వంతోనే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, కౌతాళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజనంద,అమ్ముమలి, నబి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సూర్యలంక సహజత్వాన్ని కాపాడాలి కోన



**బాపట్ల ఆగస్టు 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్యలంక అభివృద్ధి పేరుతో దాని సహజ స్వరూపానికి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కోరారు. పర్యాటక అభివృద్ధి అంటే కేవలం కాంక్రీట్ నిర్మాణాలు చేపట్టడం కాదని, ప్రకృతి అందాలను కాపాడుతూ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఉండాలని అన్నారు.మంగళవారం కోన చాంబర్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ. సూర్యలంకలో 47 కోట్లతో రూపాయలతో 47 షాపుల నిర్మాణం చేపట్టడంపై ప్రశ్నించారు. ఇంత భారీ వ్యయంతో పరిమిత సంఖ్యలో షాపులు నిర్మించడం వల్ల పర్యాటకులకు, స్థానికులకు కలిగే ప్రయోజనం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.తమ హయాంలోనే సూర్యలంకను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పలు సమగ్ర ప్రతిపాదనలు రూపొందించామని కోన రఘుపతి తెలిపారు. సహజ అందాలకు భంగం కలగకుండా పర్యాటక సౌకర్యాలు పెంచేలా రూపొందించిన ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. సూర్యలంక ప్రత్యేకతను కాపాడుతూ, ప్రజలు మరియు పర్యాటకులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉరుకుందలో బహిరంగ వేలం పాటలు నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ వాణి



**కౌతాళం,ఆగస్టు 11 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోనే ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం నందు మంగళవారం రోజున ఆన్లైన్,సీల్డ్ మరియు బహిరంగ వేలము నిర్వహించడమైనది. 1. 2026 శ్రావణమాసం ఉత్సవాల సందర్భముగా ఒక నెల రోజులు శానిటేషన్ పనులు చేయుటకు గాను ఆన్లైన్ టెండర్ ద్వారా ఒకరికి ఒక రోజుకి రూ.499/-లకు లక్ష్మి నరసింహ ఔటసోరసింగ్ ఓర్వకల్లు వారికి. 2. ఒక నెల రోజుకు సెక్యూరిటి సర్వీస్ చేయుటకు సీల్డ్ టెండర్ ద్వారా ఒకరికి ఒకరోజుకి రూ.360/-లకు జి.రామిరెడ్డి, ఉరుకుంద వారికి. 3. సెల్ ఫోన్ మరియు లగేజ్ భద్రపరుచుటకు గాను ఒక సం., కాలమునకు గాను సీల్డ్ టెండర్ ద్వారా రూ.17,10,909/-కు హెచ్చుపాతదారునిగా జి.రామిరెడ్డి, ఉరుకుంద వారు నిలిచియున్నారు. 4. ఇవి కాకుండా దేవస్థానం నందున్న పాత ఇనుప సామానులు, ప్లాస్టిక్,ఆయిల్ డబ్బాలు బహిరంగ వేలము ద్వారా ఇవ్వడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ వాణి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## సంపద సృష్టిస్తానని.. హరిస్తున్నారేంటి బాబు గారు??

రాష్ట్రంలో సామాజిక బాధ్యతల ప్రైవేట్ పరం..

పంచ భూతాలను ప్రైవేట్ కి ఇచ్చే రోజు కూడా వస్తుంది..

సామాన్యుడి అందని ద్రాక్షలా విద్య, వైద్యం..



**కాకినాడ ఆగస్టు 11 : (ప్రజా జ్యోతి)** విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మెల్లమెల్లగా సామాజిక బాధ్యతల నుంచి తప్పుకుంటోందని ఆరోపించారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె ప్రభుత్వ దివాళకోరుతనాన్ని ఎండగట్టారు. ప్రజలపై భారం వేస్తూ విద్య, వైద్యం, తాగునీరు, రవాణా సౌకర్యం వంటి సామాజిక అవసరాలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు సిద్ధం అయ్యిందన్నారు. ఇలా మొత్తం పదహారు రకాల సేవలను ప్రైవేట్ పరం చేసి ప్రజల నుంచి యూజర్ ఛార్జీలను వసూలు చేసేందుకు పావులు కదుపుతుందన్నారు. సోమవారం రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కూడా విడుదల చేసారని పేర్కొన్నారు. పిపిపి విధానంలో వ్యవసాయ మౌళిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యసంరక్షణ, పారిశ్రామిక మౌళిక సదుపాయాలు, నీటి పారుదల, ప్రజా మార్కెట్లు, భవనాలు, వినోద, విహార యాత్రలు, థీమ్ పార్కులు, రోడ్లు, అంతర్గ జల రవాణా, టౌన్ షిప్ ల అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, టెలికమ్యూనికేషన్ వంటి కీలకమైన వ్యవస్థలను ప్రైవేట్ పరం చేయనునట్టు వివరించారు. అయితే ఇదంతా ప్రజలపై భారం మాత్రమే కాదని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజాధనం దోచి పెట్టే కుటిల రాజకీయ ఎత్తగడగా అభివర్ణించారు నాగమణి. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు వారికి కనీస అవసరాలను సమకూర్చలేకపోవడం దారుణమన్నారు. ఇది ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో నింగి, నేల ఇలా పంచ భూతాలను కూడా ప్రైవేట్ వ్యక్తులను చంద్రబాబు ప్రభుత్వం ధారాదత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు కొన్ని సందర్భాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంతో పలు కీలకమైన ప్రాజెక్టులను చేపట్టడం జరుగుతుందని, కానీ చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన పిపిపి విధానం మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చి ప్రజలపై వడ్డీ భారాన్ని మోపేలా ఉందన్నారు.. ఈ ప్రాజెక్టులను నిర్వహించేందుకు ప్రైవేట్ సంస్థలకు వడ్డీ లేని రుణాలకు అందించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు. అందుకు వయబిలిటీ బ్రిడ్జ్ ఫండింగ్ పేరిట కొత్త స్కీమ్ (స్కామ్) కు తెరతీసిందన్నారు. ఇక ఆ నిధులను రాబట్టేందుకు తరచూ యూజర్ ఛార్జీలను ప్రైవేట్ సంస్థలు సవరించుకునే వెసులుబాటు కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. దీని బట్టీ చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చాలా పకడ్బందీగా ప్రజల నెత్తిన భారం మోపేందుకు సిద్ధం అయినట్టు స్పష్టం అవుతుందన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు అలవి కాని హామీలను ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు వాటిని అమలు చేయలేక ఆ భారాన్ని ప్రజలపైనే మోపుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రుల పదవులు కూడా పీపీపీ విధానంలో ఎన్నుకుంటే సరిపోతుంది అని ప్రజలు భావిస్తే మీ పరిస్థితి ఏంటో ఉహించుకోవాలన్నారు.. చంద్రబాబు సంపద సృష్టి అంటే ప్రజలు ఏదో అనుకుంటే ఇలా తమపైనే భారం వేస్తున్నారా అని ముక్కున వేలు వేసుకుంటున్నారని తెలిపారు.. రాష్ట్రంలో ఇప్పటికే విద్య, వైద్యం, ఆస్పత్రులు, ప్రభుత్వ ఆస్తులు, దేవాలయ భూములు అమ్మేశారని రాజధాని నిర్మాణ పేరిట రైతుల భూములను కొట్టేసారని ఆరోపించిన నాగమణి ఇక మిగిలింది ప్రజలు మాత్రమేనని ఎద్దేవా చేసారు..

# గొల్లప్రోలులో ప్రజాప్రతినిధులకు ‘పంచ సమ్మేళన్’ అవగాహన సదస్సు





125 రోజుల ఉపాధి హామీ చట్టంపై ట్రైనింగ్వాజరైన ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు మరియు అధికారులు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల పరిధిలోని ఎన్నికైన ప్రజాప్రతినిధులకు, అధికారులకు “పంచ సమ్మేళన్” వికసిత్ భారత్ - జి రాంజీ జీ చట్టంపై ప్రత్యేక అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. సెలాట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు పీపీటీ ప్రెజెంటేషన్ ద్వారా చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతన ఉపాధిని చట్టపరమైన హామీగా కల్పించడమేనని తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధిని శాశ్వతంగా మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.

**చట్టం యొక్క ప్రధాన లక్ష్యాలు ఇవే:**

ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధి భద్రత కల్పించడం, గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడం,గ్రామాల్లో శాశ్వత ఆస్తుల నిర్మాణం చేపట్టడం,ప్రకృతి వనరుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం,పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం,పారదర్శకమైన పాలనను అందించడం. ఈ శిక్షణా కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొని చట్టంలోని పలు అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారులు వి. శ్రీనివాస్, బి.వి.ఎస్. ప్రసాద్, ఏపీఓ బెజవాడ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి కే.వి.వి. సత్యనారాయణ, జేఈ రాంజీ, వైస్ ఎంపీపీ ఆదివిష్ణు, తాటిపర్తి ఎంపీటీసీ నూకరాజు, ఏపీ మల్లవరం ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీబీజీ-రామ్-జీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కృష్ణవరంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో రెండేళ్ల పాలనపై ప్రచారం

రచ్చబండలో ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే..ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన బొదిరెడ్ల సుబ్బారావు..



**కాకినాడ జిల్లా ఆగస్టు 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో “సంక్షేమం -అభివృద్ధి -నమ్మకం” అనే నినాదంతో కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి కరపత్రాలు పంచుతూ ప్రజలకు రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు.అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన సమస్యలు విని వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కృష్ణవరం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వ ద్వారా వచ్చే కృష్ణవరం గ్రామంలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం,అవ్వా తాతలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు,ఆటో డ్రైవర్ సేవలో,అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు లబ్ధి,మహిళలకు ఉచిత బస్సు,ఇలా అన్ని రకాల లబ్ధి చేకూరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై చూపిస్తున్న చిత్తశుద్ధి వల్లే ఈరోజు ప్రతి గ్రామానికి నిధులు వస్తున్నాయని చెప్పారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచితే చంద్రబాబు వచ్చాక ప్రతి పైసా ప్రజల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్,మండల టీడీపీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశిబాబు,ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్ చదరం చంటిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి, కూటమి నాయకులు కంచుమర్తి రాఘవ,పాఠం శెట్టి మురళి,సూరిశెట్టి వెంకటశివ,యడాలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి విడుదలకై ఇరిగేషన్ ఈఈకి వైఎస్సార్‌సీపీ వినతి


**పంపా రిజర్వాయర్, పీబీసీ ద్వారా నీరు అందించాలని డిమాండ్..**



**కాకినాడ జిల్లా ఆగస్టు 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తొండంగి, తుని మండలాల్లో సాగునీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చడంతో పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని, తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని వైసిపి నేత యనమల కృష్ణుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొయ్యా మురళీ కృష్ణ రైతులుతో కలిసి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పెద్దాపురంలోని ఇరిగేషన్ కార్యాలయం లో అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వైసిపి నేత యనమల కృష్ణుడు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ పంచాయతీ వింగ్ కార్యదర్శి కొయ్య మురళీకృష్ణ మాట్లాడుతూ సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నవరం పంపా రిజర్వాయర్ నుంచి వెంటనే నీటిని విడుదల చేయడంతో పాటు, పంపా బాపనమ్మ కెనాల్ ద్వారా ఉప్పు ట్యాంక్‌కు నీరు మళ్లించి చివరి ఆయకట్టు వరకు నీరందించాలని అధికారులను కోరారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించి సాగునీటి సమస్యను పరిష్కరించకపోతే రైతుల పక్షాన ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొండంగి వైస్ ఎంపీపీలు నాగం గంగబాబు, యాదాల కృష్ణ, ఎంపీటీసీ అంబుజాలపు అప్పలరాజు, సీనియర్ నాయకులు పేకెటి హరికృష్ణ, పెరుమాళ్ళ లోవరాజు, అడపా సురేష్, రౌతు శివ, అంబుజాలపు సత్తిబాబు, పారేపల్లి సురేష్, మురాలశెట్టి నాగ వెంకటరమణ, పెదపూడి రమణ, సుంకర శివరామకృష్ణ, తలపంటి శ్రీను, అంబుజాలపు రామకృష్ణ, గుల్ల చిన్నలతో పాటు తొండంగి, తుని మండలాలకు చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా మాస శివరాత్రి పూజలు







**పార్వతి అమ్మవారికి శాకాంబరీ అలంకారం.....**

**చాగలమర్రి , ఆగస్టు11 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి నెల మాస శివరాత్రి పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు.మంగలవారం మాసశివరాత్రి సందర్భంగా శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శివునికి జలాభిషేకం, దూప దీప నైవేద్యము జరిపించారు. మహిళల ఆధ్వర్యములో అమ్మవారికి పారాయణం పటించారు. పూజారి పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి శాకాంబరీ దేవిగా అలంకారం చేశారు. పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో శివ పార్వతులకు విశేష పూజలు జరిపించారు. పూజ అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యములో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కృష్ణం శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వరప్రసాద్, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ, ధర్మకర్త వంకధార లక్ష్మణ బాబు, కమిటీ సభ్యులు,సంయోజిత మండల మహిళ కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి సహా కన్వీనర్ బచ్చు సునీత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హోంగార్డు వెంకటేష్ మృతి

**పోలీసు శాఖ తరపున ఘన నివాళులు..**

**కుటుంబానికి అండగా ఉంటామని డీఎస్పీ రవిబాబు భరోసా**





**కంబదూరు ఆగస్టు 11: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బళ్లారిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. మృతునికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. వెంకటేష్ మృతి విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రూరల్ సీఐ నీలకంఠేశ్వర, కంబదూరు ఎస్సై లోకేష్ కుమార్ తదితరులు రాళ్ల అనంతపురం గ్రామానికి చేరుకుని వెంకటేష్ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ పోలీస్ శాఖలో వెంకటేష్ మంచి గుర్తింపు పొందారని, విధి నిర్వహణలో నైపుణ్యంతో పనిచేసేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కళ్యాణదుర్గం డివిజన్ పోలీస్ శాఖ తరపున రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని, జిల్లా ఎస్పీ జగదీష్ సహకారంతో మరో రూ.10 వేల చెక్కును వెంకటేష్ భార్యకు డీఎస్పీ రవిబాబు అందజేశారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు కంబదూరు ఎస్సై లోకేష్ కుమార్, రాళ్ల అనంతపురం గ్రామంలోనే ఉండి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ప్రభుత్వ లాంఛనాల ప్రకారం వెంకటేష్ అంత్యక్రియలు నిర్వహించారు.

# మత్తు పదార్థాలు, మద్యం నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

**పిఠాపురంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**




**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** ప్రియాంక అకాల మరణానికి నిరసనగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం పిఠాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని కోటగుమ్మం సెంటర్ వరకు ర్యాలీగా తరలివెళ్లారు. ప్రియాంక మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన విద్యార్థులు, భవిష్యత్తులో ఇటువంటి ఘోర ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి దారుణ ఘటన చోటుచేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. కంటికి రెప్పలా పెంచుకున్న పిల్లలు కళ్లముందే మృత్యువాత పడితే ఆ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో గొప్ప భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఈ విధంగా అకాల మరణం చెందడం సమాజానికి తీరని లోటన్నారు. ప్రస్తుత రోజుల్లో మద్యం, మత్తు పదార్థాల ప్రభావంతో యువత మధ్య ఘర్షణలు పెరిగి పోయి, అనేక అనర్థాలు జరుగుతున్నాయని సూర్య నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. యువతను మత్తు రక్కసి బారి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం, పోలీసు అధికా రులు, ప్రజాసంఘాలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జేవీవీ పిఠాపురం అధ్యక్షుడు కె. అప్పారావు, అధ్యక్షుడు టి. సూరిబాబు, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ వి. సూర్యనారాయణ, వై. నానిబాబు, ప్రజాసంఘాల నాయకులు కరణం విశ్వనాథం, జి. ప్రసాద్‌లతో పాటు విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## తిరుగుడుమెట్టలో ఆర్ ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**.100 మందికి పైగా రోగులకు ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ**



**తాళ్లపూడి, ఆగస్టు11, ప్రజాజ్యోతి న్యూస్** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఆర్. రవి కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామంలో శ్రీ ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి పైగా రోగులకు ఉచితంగా రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్యులు రోగులను పరీక్షించి తగిన సలహాలు, సూచనలు అందించారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అల్లూరి రాంబాబు, అన్నమరెడ్డి సత్తిబాబు, మేనేజర్ చింటూ, మణికంఠ, పి.ఆర్.ఓ లు సాగర్, వెంకట్ తో పాటు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ విజయవాడ అర్బన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**తాళ్లపూడి,ఆగస్టు11, హేలాపురి న్యూస్ ప్రతినిధి** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ విజయవాడ డివిజన్ అర్బన్ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఏపీ స్టేట్ ఐవీఎఫ్ అధ్యక్షులు కోన శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బొండాడ ఉమామహేశ్వరరావు, దూండీ రాకేష్, అంబికా కృష్ణ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని, రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించి సమాజ సేవకు, దేశ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.విజయవాడ అర్బన్ ఐవీఎఫ్ ప్రెసిడెంట్ ఆహ్వానం మేరకు వేగేశ్వరపురం గ్రామం నుండి హాజరైన ఐవీఎఫ్ రాష్ట్ర సెక్రటరీ మారం కృష్ణ ప్రసాద్ కె.పి. ని శాలువాతో సత్కరించి ఘనంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గోంట్ల రామ్మోహన్ రావు, విజయవాడ అర్బన్ ప్రెసిడెంట్ కొల్లు లక్ష్మయ్య గుప్తా, గోకవరపు జితేంద్ర రవి తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను ప్రారంభించిన మంత్రి సవితమ్మ మరియు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఏబి ఫంక్షన్ హాల్ రోడ్డు నందు మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను మంత్రివర్యులు సవితమ్మ మరియు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు కార్మిక శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపుగా 10 గురుకుల పాఠశాలలు కొత్తవి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేశారు. గడిచిన వైయస్సార్ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని రాష్ట్రం ఇప్పుడు విద్యా వ్యవస్థలో నూతన ఒరవడి సృష్టిస్తున్న నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ ఎంతగానో పుంజుకుందని, అంతేకాకుండా విద్యార్థు లకు నాణ్యమైన దుస్తులు మరియు పోష కాహారం డొక్కా సీతమ్మ పథకం కింద అందిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ తక్కువ కాలంలోనే ఈ మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం నోచుకోవడానికి సహకరిం చిన స్థానిక శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కి మరియు ఇతర యంత్రాంగా నికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను అని, అదేవిధంగా వైఎస్ఆర్సిపి నాయకులు లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధా నంగా మంత్రివర్యులు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు అసలు ఎందుకు రాజీనామా చేయాలి డీఎస్సీ లో అవకతవకలు జరిగా యని అంటున్నారు కదా పోయిన గవర్నమెంట్ లో డీఎస్సీకి నోచుకోని విద్యా ర్థులు ఈసారి డీఎస్సీ వదిలి సంవత్సరం గడిచిన తర్వాత వైసిపి నాయకులు అవకతవకలు జరిగాయని మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలిపారు. నాణ్య మైన విద్యను అందిస్తున్న అందుకు లోకేష్ బాబు రాజీనామా చేయాలా విద్యార్థు లకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నం దుకు నారా లోకేష్ బాబు రాజీనామా చేయాలా అలాగే డీఎస్సీ వదిలినం దుకు నారా లోకేష్ బాబు రాజీనామా చేయాల అని సూటిగా వైఎస్ఆర్సిపి నాయకులను ప్రశ్నించారు. ఏది ఏమైనా వైఎస్ఆర్సిపి విద్యార్థుల పైన దొంగ ప్రేమ ఎంత చూపించినా రాష్ట్రం లో విద్య వ్యవస్థను నారా లోకేష్ ఆధ్వర్యంలో బలప రుస్తామని ఈ సందర్భంగా సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు విద్యార్థినుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన!వి.ఆర్.పురంలో!..కృపాభారతి చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం!..







**వి.ఆర్.పురం,ఆగష్టు11(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పక్కోడికి కష్టం వస్తే ముఖం సాటేసే ఈరోజుల్లో ఏకంగా40 మంది ప్రభుత్వ పాఠశాల ,విద్యార్థినీ విద్యార్థులను, దత్తతతీసుకొని వారికి అన్నీతానై భోజనం,వసతితో పాటు ట్యూషన్,చెప్పిస్తూ హోమ్ వర్కు చేయిస్తూ ఆదర్శంగా నిలిచారు.కృపాభారతి చారిటబుల్ ట్రస్టు సభ్యులు, కప్పల కృపారావు,దంపతులు.

**వివరాలు ఈవిధంగా!..**

చదువుకోవడం బాధ్యతగా క్రమశిక్షణగా,విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దేశీదుకు సంకల్పంతో ఉన్నామని,విద్యార్థినీ విద్యార్థుల టాలెంట్ ని,గుర్తించి వారికికావాల్సిన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ముందుగా ఈఏర్పాట్లుచేసినట్లు తెలిపారు.

**నేటివిద్యార్థులే రేపటి పౌరులగా చూడాలనే సంకల్పంతో ఉన్నా!..**

పేదలుగాఉన్న విద్యార్థినీ,విద్యార్థులను గుర్తించామని, వారి కోసం అవసరమైన "మేటిరియల్", బుక్స్, స్టేషనరీ, కంపాక్స్ బాక్స్ పెన్నులు,కృపా భారతి చారిటబుల్ ట్రస్టుద్వారా అందిస్తామని వివరించారు.ప్రతీరోజు భోజనం, ఫ్రూట్స్, అందిస్తామని పేద విద్యార్థులనుగుర్తించి ఆర్థిక పరమైన, సహాయ సహకారాలు సంస్థ ద్వారా అందిస్తామన్నారు. విశాలమైన ఆటస్థలం,ఓపెన్ హాల్,విశ్రాంతి గదుల సదుపాయాలు ఉన్నాయని, తెలిపారు.పేదలైనా,అనాథ పిల్లలైనా, అన్నీ ఏర్పాట్లు చేస్తామని కృపా భారతి ట్రస్టు సభ్యులు,వారి అభిప్రాయాలు పంచుకున్నారు.

**అవసరమైతే దుస్తులు, కాస్మొటిక్ ఖర్చులు మేమే భరిస్తాం!..**

విద్యార్థినీ, విద్యార్థుల విషయంలో రాజీపడే ప్రశక్తిలేదని, విద్యాదానం, అన్న పూర్ణ, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజీలే కుండా, ప్రతీ నిత్యం సాయంత్రం భోజన ఏర్పాట్లు చేస్తామని సూచించారు. చదువేలక్ష్యంగా సాగే ఈ కార్యక్రమంలో సకల సౌకర్యాల కల్పనలో ముందుంటామని వివరించారు.

**నేటి బాలబాలికలే రేపటిగొప్పపౌరులుగా చూడాలనే సంకల్పం!..**

ఎన్ని కష్టాలేదురైనా నేటిబాల బాలికలను,వారితల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతమైన స్థానాల్లో చూడాలనే ఆశయం ఉందని కృపాభారతి చారిటబుల్ ట్రస్టు సభ్యులు అభిప్రాయాలు వెల్లడించారు. నా జీవితంలో నేనుకోరుకునే ఒక్కటే సామాన్యులకు సహకారం అందిస్తే చరిత్ర సృష్టిస్తారని, ఉన్నతమైన గొప్ప స్థానాల్లోఉంటారని నమ్ముతున్నానని, విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఈరోజు40మంది విద్యార్థులతోమొదలైన ఈప్రయాణం400మందికి చేరాలనే సంకల్పంతో!..**

ప్రయత్నం గొప్పదైతే దేవుడు అండగా ఉంటారని,40 మంది పేదవిద్యార్థులతో మొదలైన ఈప్రయాణం400 మందికి సహాయం చేసే శక్తిని ఆభగవంతుడు ఇవ్వాలని కోరుకుందాం.

**అన్నీస్వయంగావారే ఏర్పాట్లు చేయడం విశేషం!..**

విద్యార్థినీ విద్యార్థుల, విషయంలో స్వయంగావంట చేయడం వడ్డించడం, అడిగి, అడిగిమరీ వడ్డించడం ఆదంపతులు ఓపిక సహనం, అభినందనీయం. అన్నంపెట్టే చెయ్యి,ప్రేమను పంచే ఆప్యాయత, నిజంగా అద్భుతమనే చెప్పాలి.ఏది ఏమైనా పేదవిద్యార్థినీ విద్యార్థులను హాక్కున చేర్చుకోవడం, విద్యాబుద్ధులు నేర్పించడం అభినందనీయం.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తాం

**: ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



**చింతూరు ఆగష్టు 11 ప్రజాజ్యోతి** రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి మంగళవారం చింతూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలం లోని ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకుని ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, మౌలిక వసతులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ముకునూరు, చిడుమూరులో ఇంటింటి తెలుగుదేశం చింతూరు మండల పర్యటనలో భాగంగా ముకునూరు, చిడుమూరు గ్రామాల్లో నిర్వహించిన 'ఇంటింటి తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పాల్గొన్నారు. గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలు, అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన వినతులు, అభ్యర్థనలను స్వీకరించిన ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ చింతూరు మండల అభివృద్ధికి ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పర్యటన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి, చింతూరు మండల అభివృద్ధికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తారని జమాల్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కోట్ని బాలాజీతో పాటు పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణాలతో గ్రామాల సర్వతోముఖాభివృద్ధి

- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనే ప్రభుత్వ ధ్యేయం
- కూటమి హయంలో ప్రగతి పథంలో ప్రతీ గ్రామం
- అభివృద్ధి , సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తున్న ఘనత కూటమిది
- రూ. కోటి 75 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు ప్రారంభోత్సవం
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఎమ్మెల్యే కూన రవికుమార్







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** గ్రామాల సర్వతో ముఖాభి వృద్ధికి నాణ్యమైన రహదారులు ఎంతో కీలకం అని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలంలోని కృష్ణాపురం గ్రామం నుంచి పొం దూరు పట్టణానికి రూ.1.75 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిం చిన నూతన బీటీ రహదారిని మంగళవారం నాడు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలతో అనుసంధానించే రహదారులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కృష్ణాపురం నుంచి పొందూరు పట్టణానికి రాకపోకలు సాగిం చే ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులకు ఈ నూతన బీటీ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రహదారి పరిస్థితుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రూ.1.75 కోట్ల నిధులతో నూతన రహదారిని నిర్మించినట్లు చెప్పారు. నాణ్య తా ప్రమాణాలను పాటిస్తూ రహదారి నిర్మాణం చేపట్టామని, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి వల్ల వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించడంతో పాటు విద్య, వైద్యం, వ్యాపారం తదితర రంగాల్లో ప్రజలకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గం లో అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని రహదారి అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. నూతన బీటీ రోడ్డు అందుబాటు లోకి రావడంతో కృష్ణాపురం గ్రామ ప్రజలుకు ఐదు కిలోమీటర్ల రవాణా దూరం భారం తగ్గుతుందని పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,పి. ఏ .సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ ,ఆర్. ఎం.బి డి.ఈ ఆర్ గణపతి రావు , జె.ఈ పీటి రాజు జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్ , ఏ.ఏం. సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, మాజీ సర్పంచ్ అంబళ్ళ శ్రీనివాస్ రావు దాలినాయుడు ,మహేష్ మూర్తి ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు, ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు

**- బద్వేల్ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగష్టు 11 (ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్, బద్వేల్ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర అన్నారు. మంగళవారం సాయంత్రం బద్వేల్ పట్టణంలోని స్థానిక ఎన్జీవో కాలనీలో ఉన్న టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో టీడీపీ గెలుపే లక్ష్యంగా అధిష్టానం సూర్యనారాయణ రెడ్డి ని ఇంచార్జ్ గా నియమించిందన్నారు.బద్వేల్ నియోజకవర్గం లో టీడీపీ లో ఉన్న అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో లో పని చేయాలన్నారు. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని అన్నారు.నిజాయతీ, పట్టుదల తో పని చేసినప్పుడే విజయం లభిస్తుందన్నారు. బద్వేల్ నియోజకవర్గం లో గెలుపు కోసం తన వంతు కూడా ప్రయత్నం చేస్తానన్నారు. తెలుగు దేశం పార్టీ రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు ప్రజల స్పందన బాగుందన్నారు.

## రామన్నగూడెంలో డోర్ టు డోర్ కార్యక్రమం



**బుట్టాయగూడెం ఆగష్టు 11((ప్రజాజ్యోతి):-** మండలంలోని రామన్నగూడెంలో మంగళవారం నిర్వహించిన డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్,పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు.దీనిలో భాగంగా నందాపురం నుండి రామన్నగూడెం వెళ్లే రహదారి బొరగం శ్రీనివాసులు పరిశీలించారు.చిన్నపాటి వర్షానికి కూడా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలకి వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి అని అక్కడ స్థానికులు బొరగం శ్రీనివాసులకు వివరించారు.దీనిపై స్పందించిన శ్రీనివాసులు ఈ రోడ్డు అతి త్వరలో పూర్తి అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.అనంతరం బొరగం శ్రీనివాసులు రామన్న గూడెంలో నిర్వహించిన డోర్ టూ డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామకమిటీ అధ్యక్షులు బిర్రం వినీష్,పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ నాగు, బిర్రం నాగభూషణం, ఐటిడిపి అధ్యక్షులు జాజుల కనకరావు,నిమ్మ సత్యనారాయణ, మనీకల శ్రీను, పైదా వసంతరావు తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సురక్షిత మాతృత్వ కార్యక్రమం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్, ఆగస్టు 11( ప్రజా జ్యోతి)** గాంధీనగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ పి. శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రసవానికి ముందు నాణ్యమైన వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. గర్భం రెండవ, మూడవ త్రైమాసికంలో ఉన్న వారికి ప్రతి నెల 9వ తేదీన ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామన్నారు. శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే పరీక్షలు, రక్త, మూత్ర పరీక్షలు, స్కానింగ్ లు పూర్తిగా ఉచితంగా చేసి, ఐరన్, కాల్షియం మాత్రలు అందజేస్తామని చెప్పారు. రక్తహీనత, మధుమేహం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి, అధిక ప్రమాద గర్భాల్లో తల్లి, బిడ్డ మరణాలను తగ్గించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ క్యాంప్ లో డాక్టర్ శివలిత 25 మంది గర్భిణీలకు పరీక్షలు, స్కానింగ్ లు చేసి, కాన్పు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు వి. శివరామిరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఆషాఢమాస అమావాస్య సందర్భంగా శ్రీ చౌడేశ్వరి దేవికి విశేష పూజలు.........



**చాగలమర్రి , ఆగస్టు 11( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో ఆషాఢమాస అమావాస్య సందర్భంగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సందర్భంగా నేడు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీ చౌడేశ్వరి దేవస్థానంలో విశేష పూజలు భజనలు జరుగుతాయని బడిగెంచల రఘురామ్ తెలిపారు.కావున భక్తాదులందరూ విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నారు.

# వైద్య విద్యార్థి మరణానికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి

**బుట్టాయగూడెం ఆగస్టు 11((ప్రజాజ్యోతి):**-రాజమండ్రి పిజి వైద్య విద్యార్థిని మరణానికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఇటీవల మరణించిన రాజమండ్రి పిజి వైద్య విద్యార్థినికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ రాజమండ్రి వైద్య విద్యార్థిని యాక్సిడెంట్ అయ్యి వారం రోజులు వైద్యం పొంది మృత్యువుతో పోరాడి మరణించడం చాలా బాధాకరమన్నారు.ఆగస్టు మూడో తారీఖున రాత్రి స్కూటి పై వెళ్తున్న జిఎస్ఎల్ వైద్య విద్యార్థినిని మద్యం మత్తులో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు కావాలనే మూడుసార్లు ఢీ కొట్టి మెడ తల పై ఎక్కించి యాక్సిడెంట్ చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.లక్షలాది రూపాయలతో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని పట్ల తల్లిదండ్రులు కోటి




ఆశలతో ఎదురు చూశారని కానీ నేడు విద్యార్థి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయిందన్నారు.విద్యను పూర్తిచేసి పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తుందని ఆశపడ్డారు కానీ వారి ఆశలు నీరుగారిపోయిందన్నారు.మరణించిన విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని,కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ దుర్గాప్రసాద్ ఎన్ సీతారాం, సిహెచ్ కిరణ్, కె ప్రవీణ్, సిహెచ్ మంగరాజు,ఎం సాయి,కె నాగరాజు, కె శ్రీను , జి ఆజాద్,కె సతీష్, జి గిరి, వి కుమార్, వి సాయి తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# జిలుగులపాడు గ్రామంలో నిర్వహించినఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అరుకు ఇంచార్జ్ దోన్ను దొర

### మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు.
### ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర.

**అనంతగిరి మండలం. ఆగస్టు 11. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. చిలకల గెడ్డ పంచాయతీ.జిలుగులపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పైడిరాజు ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహణ జరగగా అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దోన్నుదొర. అనంతగిరి మండల తెలుగుదేశం అధ్యక్షుడు సో వెరీ సుబ్బారావు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర. ఉపాధ్యక్షుడు భీమరాజు పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాల వివరాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ దొర మాట్లాడుతూ పేదల ప్రభుత్వం కూటమిప్రభుత్వమేనని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రెండేళ్ల పాలనలో రాష్ట్ర



ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు. తల్లికి వందనం. దీపం 2. స్త్రీ శక్తి. ఉచిత బస్సు ప్రయాణం. అన్నదాత సుఖీభవ. అన్నా క్యాంటీన్లు. వంటి ఫలాలు పేదలకు అందిస్తున్నారని పేద ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరవకూడదని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను నేరుగా కలిసి పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందుతున్నాయని లబ్ధిదారులు సమాధానం ఇవ్వడంతో దొర ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిలకలగెడ్డ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కమిటీ అధ్యక్షుడు పైడిరాజు. పార్టీ నాయకులు రవీంద్ర. ఈశ్వరరావు. వెంకటేష్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణం వేగవంతం చేయాలి

**2027 మార్చి నాటికి ఫేజ్--1బి పునరావాస కాలనీలు పూర్తి చేయాలని లక్ష్యం**

**కూనవరం, ఆగస్టు 11: ప్రజా జ్యోతి** పోలవరం ప్రాజెక్టు ఫేజ్--1బి పరిధిలో 41.15 కాంటూర్ స్థాయికి సంబంధించిన ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల పునరావాస కాలనీల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ధవళేశ్వరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి. అభిషేక్, ఐఏఎస్, ఐటీడీఏ చింతూరు ప్రాజెక్టు అధికారి శుభం నోఖ్వాల్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.ఏలూరు జిల్లాలోని పరింపూడి, బుట్టాయిగూడెం, దొరమామిడి, మార్లగూడెం తదితర ప్రాంతాల్లో ఫేజ్--1బి ఎస్టీ, నాన్--ఎస్టీ నిర్వాసిత కుటుంబాల కోసం గుర్తించిన పునరావాస స్థలాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీల నిర్మాణానికి భూముల అనుకూలత, రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనపై సమీక్షించారు. కేఆర్‌పురం ఐటీడీఏ కార్యాలయంలో ఏలూరు జిల్లాకు చెందిన సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలతో నిర్వహించిన సమీక్షలో ప్రతి ఆర్అండ్ఆర్ కాలనీకి ప్రత్యేక డీపీఆర్ సిద్ధం చేసి, అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందాలని సూచించారు. భూముల గుర్తింపు, సేకరణ, డీపీఆర్‌ల తయారీ, పరిపాలనా అనుమతులు, కాలనీ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కూనవరం మండలంలోని కుడాలి పాడు, కూనవరం, టేకుబాక, కొండరాజుపేట, వాల్పర్డ్పేట, పంద్రాజుపల్లి; వి.ఆర్.పురం మండలంలోని సోమ్ములగూడెం, కొప్పల్లి, శబరాయిగూడెం, కన్నాయిగూడెం, రామవరం, రామవరంపాడు; చింతూరు మండలంలోని ఉల్లుమూరు





గ్రామాలకు సంబంధించి ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణానికి భూములను గుర్తించి తదుపరి చర్యలకు పంపినట్లు అధికారులు తెలిపారు.2027 మార్చి నాటికి ఫేజ్--1బి ఎస్టీ నిర్వాసిత కుటుంబాల కోసం ప్రతిపాదించిన ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణాన్ని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొంది స్తున్నట్లు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ తెలిపారు.ఫేజ్--1ఎ గృహాలు నవంబర్‌లోగా పూర్తి వి.ఆర్.పురం మండలం గుండుగూడెం ముంపు గ్రామానికి చెందిన నాన్--ఎస్టీ నిర్వాసిత కుటుంబాల కోసం మంగపతిదేవిపేటలో ప్రతిపాదించిన పునరావాస కాలనీ స్థలాన్ని కూడా అధికారులు పరిశీలించారు. సుమారు 90 శాతం కుటుంబాలు స్వీయ గృహ నిర్మాణ ఆప్షన్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. అనంతరం జంగారెడ్డిగూడెం డివిజన్‌లోని తాడువాయి ఆర్అండ్ఆర్ కాలనీని సందర్శించిన అధికారులు ఫేజ్--1ఎ కింద చింతూరు డివిజన్ నాన్--ఎస్టీ నిర్వాసిత కుటుంబాలకు నిర్మిస్తున్న పెండింగ్ గృహాలను పరిశీలించారు. ఫేజ్--1ఎలో మొత్తం 620 గృహాలు కేటాయించగా, పెండింగ్ నిర్మాణాలను 2026 నవంబర్‌లోగా పూర్తి చేసి, డిసెంబర్‌లోగా నిర్వాసిత కుటుంబాలను పునరావాస కాలనీలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాడువాయి ఆర్అండ్ఆర్ కాలనీలో ఫేజ్--1బి చింతూరు గ్రామ నాన్--ఎస్టీ నిర్వాసిత కుటుంబాల కోసం ప్రతిపాదించిన ఎల్లో బ్లాక్--3, 12లను, అలాగే కూనవరం, టేకులబోరె, పెదార్కూరు, టేకుబాక, కుడాలిపాడు, పంద్రాజుపల్లి, శబరి కొత్తగూడెం, కొండరాజుపేట గ్రామాలకు చెందిన కుటుంబాల కోసం ప్రతిపాదించిన ఎల్లో బ్లాక్--1, 2, 22లను అధికారులు పరిశీలించారు. పోలవరం నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించే ప్రక్రియలో భూముల గుర్తింపు నుంచి గృహ నిర్మాణం వరకు ప్రతి దశను సమన్వయంతో వేగవంతం చేస్తున్నామని అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేషన్, ఐటీడీఏ చింతూరు, ఐటీడీఏ కేఆర్‌పురం, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ కేఆర్‌పురం ప్రాజెక్టు అధికారి రాములు నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బాలకృష్ణారెడ్డి, శర్మ, ఆంజనేయులు, చంద్రశేఖర్, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన టిడిపి ఇన్చార్జ్ మంచూరు

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రెండేళ్ల కూటమి పాలన – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం బద్వేల్ మున్సిపాలిటీ 14వ వార్డులో టిడిపి ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు.సుమిత్ర నగర్ 1 నుంచి 4వ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. అర్హులకు నెలకు 4 వేల నుంచి 15 వేల వరకు పెన్షన్లు అందిస్తున్నామని, ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నామని తెలిపారు. "తల్లికి వందనం" ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఉచిత ఇసుక, చేనేత కార్మికులకు విద్యుత్ రాయితీలు అందిస్తున్నామన్నారు. అమరావతి అభివృద్ధితో పాటు రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గతంలో వైసిపికి మద్దతు ఇచ్చిన కొన్ని కుటుంబాలు టిడిపిలో చేరుతామని ప్రకటించాయి. కార్యక్రమంలో 14వ వార్డు నాయకులు గంధం లక్ష్మీనరసయ్య, సిమెంట్ షరీఫ్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, సుమిత్ర నగర్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌కు గురై కాంట్రాక్ట్ కార్మికుడు మృతి



**మోతుగూడెం, ఆగస్టు 11: ప్రజా జ్యోతి** మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో విధి నిర్వహణలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషాద సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. మడవి ముత్తయ్య ఏపీ జెన్‌కో డిస్ట్రిబ్యూషన్ లో కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం విధి నిర్వహణలో భాగంగా పవర్ హౌస్ నుంచి పోలూరు వైపు వెళ్లే 33 కేవీ విద్యుత్ లైన్ వద్ద పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైన ముత్తయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. గోపాలకృష్ణ ఆదేశాల మేరకు మోతుగూడెం ఎస్‌ఐ సీహెచ్. కృష్ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనపై పరిశీలన జరిపి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## టీడీపీ గెలుపు కోసం సమన్వయంతో పని చేద్దాం

**- టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగష్టు 11 (ప్రజా జ్యోతి)**బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరం కలసి సమన్వయము తో పనిచేద్దామని బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్జీవో కాలనీలో ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ టీడీపీ రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం ఇంటింటా ప్రచార కార్యక్రమం లో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలసి సమన్వయంతో పని చేయాలన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు..**

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం**





**మంగంపాడు, ఆగస్టు 11:ప్రజాజ్యోతి** మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంతో పాటు విద్యార్థుల్లో అవగాహన పెంచే లక్ష్యంతో మంగంపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పోలవరం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ అమిత్ బర్ధర్, ఏఎస్పీ హేమంత్ ఆదేశాల మేరకు ఎన్‌డీపీఎస్ అధికారి చిన్నం ఆంజనేయులు, డొంకరాయి ఎస్ఐ చరణ్ నాయక్, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ తదితర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి ప్రభావానికి లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలను విద్యార్థులకు వివరించారు. అలాగే సైబర్ నేరాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఓటీపీ వంటి కీలక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. కార్యక్రమంలో మంగంపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు జ్ఞానాజ్యోతి 2.3పై శిక్షణ



**బేతంచర్ల:ఆగష్టు11(ప్రజా జ్యోతి)**బేతంచర్ల పట్టణంలోని జడ్పీ పాఠశాలలో జ్ఞానాజ్యోతి 2.3 కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానాజ్యోతి 2.3 పథకానికి సంబంధించిన అంశాలపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 సోమశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్,షేక్ నూర్ అహ్మద్ మైనారిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించి, జ్ఞానాజ్యోతి 2.3 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల సిబ్బంది సహకరించారు.




## అల్లరి నరేష్ 'రంభ ఊర్వశి మేనక' టీజర్ విడుదల..

**నవ్వులు పంచేందుకు వస్తోన్న టాలీవుడ్ కామెడీ కింగ్!**

టాలీవుడ్ కామెడీ కింగ్ అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన నలుగురు కథానాయికలు రాశిసింగ్, విష్ణు ప్రియా, సురభి, ప్రిషా సింగ్ నటిస్తున్నారు. తన వంశ పారపర్యంగా వచ్చిన కోరికల బుక్‌తో భుమి మీదకి రంభ, ఊర్వశి, మేనకలను పిలిచిన అనంతరం జరిగిన పరిణామలు ఏంటి అనేది ఈ సినిమా స్టోరీ.వీశీజఅవం ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా పూర్తిగా వినోదాత్మక నేపథ్యంలో రూపొందుతోంది. విడుదలైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తూ, అల్లరి నరేష్ మార్క్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని స్పష్టం చేస్తోంది. ఈ చిత్రం సెప్టెంబర్ 04న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



## భారీ రన్‌టైమ్‌తో రాబోతున్న యశ్ 'టాక్సిక్'.. సినిమా నిడివి ఎంతంటే?



సౌత్ ఇండియన్ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేజీఎఫ్ సిరీస్ తర్వాత యశ్ నుండి వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రానికి 3 గంటల 11 నిమిషాల భారీ రన్‌టైమ్ ఉండబోతున్నట్లు సమాచారం. సినిమా కథాంశం, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు ఎమోషనల్ డ్రామాకు తగినట్లుగా నిడివి కాస్త ఎక్కువగా ఉండొచ్చని, దాదాపు మూడు గంటల పాటు సినిమాను నడిపించేలా దర్శకురాలు ప్లాన్ చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాను ఐమాక్స్ ఫార్మట్‌లలో కూడా విడుదల చేయబోతున్నారు. అయితే ఇందులో విశేషం ఏమిటంటే కన్నడ నుంచి రెండు సినిమాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) ఐమాక్స్ ఫార్మట్‌లో విడుదల చేసిన ఏకైక హీరోగా యష్ రికార్డులకెక్కాడు.

## ఐదేళ్ల తర్వాత మరో ఓటీటీకి మారుతి మూవీ.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో వచ్చిన లవ్ అండ్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'మంచి రోజులు వచ్చాయి'. ఈ మూవీలో సంతోష్ శోభన్, మెహరీన్ జంటగా నటించారు. 2021లో థియేటర్లలో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. ప్రస్తుతం ఈ మూవీ ఆహా ఓటీటీలో అందుబాటులో ఉంది. అయితే దాదాపు రిలీజైన ఐదేళ్ల తర్వాత ఈ మూవీ మరో ఓటీటీకి వచ్చేసింది. ఈ రోజు నుంచే అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. కాగా.. ఈ మూవీని ఎస్‌కేఎన్, వీ సెల్యూలాయిడ్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సం?గీతం అందించారు. ఈ సినిమాలో వెన్నెల కిశోర్, సప్తగిరి, వైవా హర్ష, అశిష్ ఘోష్ ముఖ్యపాత్రల్లో నటించారు.



## ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'లో 'డీసీ' బ్యూటీ?

టాలీవుడ్ నుంచి రానున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా చిత్రాల్లో ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న 'జై హనుమాన్' ఒకటి. బ్లాక్‌బస్టర్ 'హను-మాన్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి హనుమంతుడిగా నటిస్తుండగా, యంగ్ హీరో తేజ సజ్జ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ గ్యాప్ తర్వాత ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక సూపర్‌హీరో చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే, ఈ సినిమాకి సంబంధించి ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ క్రేజీ బజ్ వైరల్ అవుతోంది. ఇటీవలి కాలంలో వరుస విజయాలతో దూసుకుపోతున్న ట్రెండింగ్ బ్యూటీ వామికా గబ్బి 'జై హనుమాన్' చిత్రంలో కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే కోలీవుడ్ హిట్ చిత్రం 'డిసి' లో తన అద్భుతమైన నటనతో మంచి మార్కులు కొట్టేసిన వామికా.. ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్‌లో భాగం కానుందనే వార్త అభిమానులను ఎంతగానో ఉత్సాహపరుస్తోంది. విభిన్న నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న వామికా గబ్బి ఈ చిత్రంలో ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనుందని సమాచారం. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## మెగా క్యాంప్‌లో వరుస విజయాల జోరు..

**ఇక ఆ హీరో హిట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూపులు!**

టాలీవుడ్‌లో మెగా క్యాంప్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా కుటుంబం నుంచి వచ్చిన హీరోలు తమకంటూ ప్రత్యేకమైన మార్కెట్‌ను, భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్నారు. అయితే ఇటీవల కాలంలో మెగా హీరోల సినిమాలు వరుసగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుండటంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఒకరి తర్వాత ఒకరు విజయాలు అందుకుంటూ మెగా క్యాంప్‌లో హిట్‌ల జోరు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజి', మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను నమోదు చేశారు. ముఖ్యంగా ఈ సినిమాల విజయాలు ఆయా హీరోల అభిమానుల్లో భారీ సెలబ్రేషన్స్‌కు కారణమయ్యాయి. మెగా హీరోల సినిమాలు వరుసగా సక్సెస్ అవుతుండటంతో టాలీవుడ్‌లోనూ ఈ విజయాలపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఈ జాబితాలో తాజాగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కూడా చేరిపోయారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కొరియన్ కనకరాజు' సినిమాతో వరుణ్ తేజ్ మంచి విజయాన్ని అందుకున్నారు. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్‌కు ఈ సినిమా సక్సెస్ ఎంతో కీలకంగా మారింది. విభిన్నమైన కథాంశం, కామెడీ, హారర్ అంశాలతో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకోవడంతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. దీంతో వరుణ్ తేజ్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ముఖ్యంగా వరుస పరాజయాల తర్వాత వచ్చిన ఈ విజయం వరుణ్ కెరీర్‌కు కొత్త ఊపును ఇచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెగా క్యాంప్‌లో వరుస విజయాల జోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పుడు అభిమానుల దృష్టి సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్‌పై పడింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ 'సంబరాల ఏటి గట్టు' లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో, భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. విభిన్నమైన కథ, యాక్షన్, విజువల్స్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మెగా హీరోల విజయాల పరంపరను సాయి ధరమ్ తేజ్ కూడా కొనసాగిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన హీరోలు వరుసగా విజయాలు అందుకోవడం అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్, వరుణ్ తేజ్ విజయాల తర్వాత ఇప్పుడు సాయి ధరమ్ తేజ్ కూడా హిట్ కొడితే మెగా క్యాంప్‌కు మరింత బలమైన విజయ పరంపర ఏర్పడినట్లవుతుంది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,